RNI-TELTEL/2017/72695

24 జూలై 2023

# శుభ తెలంగాణ

సోమవారం | మేడ్చల్

సంపుటి : 6, సంచిక :139

ఎడిటర్: ఎన్ సీ శేఖర్

వెల: 4 రూ/.

Website: www.subhatelangana.in

Published From Medchal, Circulated at Jagtial, Jangaon, Jayashankar, Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri, Bhuvanagiri.




## మైనార్టీలకూ లక్ష సాయం

బ్యాంకు లింకేజీ లేకుండా అందజేత

ఉత్తర్వులు జారీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం

ఇప్పటికే దరఖాస్తు చేసుకున్నవారితోపాటు కొత్తగా ఐప్లై చేసుకునేవారికీ అవకాశం

జిల్లా కలెక్టర్లకే లబ్ధిదారుల ఎంపిక బాధ్యత

సీఎం కేసీఆర్‌కు మంత్రులు, మైనార్టీ నేతల ధన్యవాదాలు

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** మైనార్టీల ఆర్థిక స్వావలంబనే లక్ష్యంగా దేశానికే ఆదర్శవంతమైన మరో చారిత్రక ఘట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆవిషరించింది. బీసీ కులవృత్తిదారులు, చేతివృత్తిదారుల అభ్యున్నతి కోసం రూ.లక్ష ఆర్థిక సాయం అందజేస్తున్న విధం గానే రాష్ట్రంలోని మైనార్టీలందరికీ రూ.లక్ష ఆర్థిక సాయం అందజేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయించిన నేపథ్యంలో ప్రభుత్వం ఇందుకు సంబంధించిన ఉత్తర్వులను ఆదివారం జారీ చేసింది. పథకం అమలుకు మార్గదర్శకాలు విడుదల చేసింది.

వివరాలు 2లో..

## త్వరలోనే కేంద్రాన్ని గద్దె దించుతాం



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కేంద్ర ప్రభుత్వంపై మంత్రి హరీష్ రావు మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. త్వరలో కేంద్ర ప్రభుత్వాన్ని గద్దె దించుతామని వ్యాఖ్యానించారు. కేంద్రంలో ఏ ప్రభుత్వం రావాలన్నా సీఎం కేసీఆర్ మద్దతు తప్పకుండా కావాలన్నారు. తెలంగాణకు రావాల్సిన లక్షా పదివేల కోట్ల రూపాయలను కేంద్ర ప్రభుత్వం నిలిపి వేసిందని

వివరాలు 2లో..

# బీసీలకు 34 టికెట్లు

- ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో
- రెండు అసెంబ్లీ స్థానాలు కేటాయిద్దాం
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ
- సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రతిపాదన
- బీసీ డిక్లరేషన్‌లో ప్రకటించాలని నిర్ణయం
- 30న కొల్లాపూర్‌లో ప్రియాంక సభ
- ఆగస్టు 15న ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గర్జన
- టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ
- సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రతిపాదన



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** వచ్చే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున ప్రతి లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో రెండు అసెంబ్లీ సెగ్మెంట్లలో బీసీలకు టికెట్లు ఇవ్వాలని ఆ పార్టీ యోచిస్తోంది. మొత్తంగా రాష్ట్రంలోని 17 ఎంపీ స్థానాల పరిధిలో 34 మంది బీసీ అభ్యర్థులను బరిలోకి దింపాలని భావిస్తోంది. ఆదివారం గాంధీభవన్‌లో జరిగిన టీపీసీసీ రాజకీయ వ్యవహారాల కమిటీ (పీఏసీ) సమావేశంలో పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఈ ప్రతిపాదన చేశారు. దీనిపై చర్చించిన పీఏసీ సమావేశం ఈ అంశాన్ని బీసీ డిక్లరేషన్‌లోనూ ప్రకటించాలని నిర్ణయించింది. దీంతోపాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రానున్న వంద రోజులు ప్రచార కార్యక్రమాలను ఉధృతం చేయాలని, పార్టీ అధికారంలోకి వస్తే వివిధ వర్గాలకు ఏం చేయనున్నామనే విషయాన్ని ఆ కార్యక్రమాల్లో విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లాలన్న నిర్ణయించింది. అధికారంలోకి వస్తే రైతులకు, యువతకు ఏం చేస్తామన్నది చెబుతూ కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే డిక్లరేషన్లు ప్రకటించిన విషయం తెలిసిందే. ఇక ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలు, మహిళల సంక్షేమం, అభివృద్ధికి కూడా ఏం చేయాలన్నదానిపైనా డిక్లరేషన్లు పూర్తి చేసి ప్రచార కార్యాచరణలో దిగాలన్న నిర్ణయం జరిగింది. ఈ డిక్లరేషన్ల రూపకల్పనకుగాను నిపుణులతో సబ్ కమిటీ వేయాలని సమావేశంలో నిర్ణయించారు. ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ డిక్లరేషన్‌కు సంబంధించి కీలక నిర్ణయం తీసుకున్నారు.

ఆగస్టు 15న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గర్జన సభ నిర్వహించనున్నారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే అధ్యక్షతన జరగనున్న సభలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాలకు కాంగ్రెస్ ఏం చేయనున్నది వివరిస్తూ డిక్లరేషన్ ప్రకటించనున్నారు. కాగా, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బీజేపీ, బీఆర్ఎస్‌లకు చెందిన పలువురు నాయకుల చేరికకు సంబంధించి ఈ నెల 30న కొల్లాపూర్‌లో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నారు. ఈ సభకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంకగాంధీ హాజరు కానున్నట్లు రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పీఏసీ సమావేశంలో తెలిపారు.

వివరాలు 2లో..

## వివేకా అల్లుడి వాంగ్మూలంలో వాస్తవం లేదు

- సీబీఐకి సునీతా రెడ్డి భర్త ఇచ్చిన వాంగ్మూలంలో వాస్తవం లేదన్న కృష్ణారెడ్డి
- తప్పుడు మాటలు మాట్లాడటం సరికాదని వ్యాఖ్య
- రాజశేఖర్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్న వివేకా పీఏ

వివరాలు 2లో..



## భారత చైతన్య యువజన పార్టీ

ఏపీలో కొత్త రాజకీయ పార్టీ ప్రకటించిన రామచంద్ర యాదవ్



గుంటూరు నాగార్జున వర్సిటీ వద్ద ప్రజా సింహగర్జన సభ

కొత్త పార్టీ పేరు ప్రకటించిన రామచంద్ర యాదవ్

సభకు హాజరైన అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్

వివరాలు 2లో..

## లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రెసిడెంట్ పి. ఎస్. రోలిన్



**హైదరాబాద్, జులై 23, (శుభ తెలంగాణ)** సోషల్ జస్టిస్ భవన్ లో ఆదివారం లాయర్స్ ఫోరమ్ ఫర్ సోషల్ జస్టిస్ సంస్థ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా ప్రెసిడెంట్ గా అడ్వకేట్ పి.ఎస్ రోలిన్ ను నియమించిన సంస్థ ప్రెసిడెంట్ నాగుల శ్రీనివాస్ యాదవ్.ఈ సందర్భంగా నాగుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ ప్రజలకు న్యాయ పరమైన సలహాలు, సూచనలు, చట్టాలపై అవగాహన అలాగే వారుకి ఉండేటువంటి హక్కులను తెలిపి వారికి న్యాయం అందే విధంగా వారి పక్షాన ఉండి పోరాడి న్యాయం చేకూరే విధంగా కృషి చేస్తారని తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా సంస్థను విస్తరిస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పిఎస్ రోలింగ్ మాట్లాడుతూ తనకు బాధ్యతను అప్పగించినందుకు అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ కు మరియు హై కోర్ట్ అడ్వకేట్ ఐతన బోయిన రామారావు రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రత్నం సుదర్శన్ నేత,బోయహక్కుల పోరాట సమితి అధ్యక్షుడు మీనగ గోపి బోయ,షేర్ పల్లి నాగేశ్వర రావు,ట్.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## డియర్ వాట్సాన్.. వలంటీర్ల బాస్ ఎవరు?

జగన్ కడిగేసిన పవన్ కల్యాణ్



- ఈ మూడు ప్రశ్నలకు సమాధానాలు చెప్పు: జగన్‌పై పవన్ కల్యాణ్ సెటైర్లు
- వాలంటీర్ల వ్యవస్థపై మూడు ప్రశ్నలు సంధించిన పవన్
- డేటా గోప్యత చట్టాలు అందరికీ ఒకేలా ఉంటాయని వ్యాఖ్య
- గతంలో జగన్ మాట్లాడిన వీడియో కూడా ట్వీట్

వివరాలు 2లో..

## కొత్త సీజేగా జస్టిస్ అలోక్ అరధే



రాజ్‌భవన్‌లో ప్రమాణస్వీకారం

అభినందనలు తెలిపిన గవర్నర్, ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు

హైకోర్టులో 27కు చేరిన న్యాయమూర్తుల సంఖ్య

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** తెలంగాణ హైకోర్టు నూతన ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ అలోక్ అరధే ఆదివారం ఉదయం 11 గంటలకు ప్రమాణం చేశారు. రాజ్‌భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయనతో గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ ప్రమాణం చేయించారు. అనంతరం గవర్నర్, సీఎం కేసీఆర్

వివరాలు 2లో..

## తెలంగాణలో కమలం జెండా ఎగరేస్తాం

హైదరాబాద్‌లోని అన్ని స్థానాల్లో గెలుస్తాం.. వంద రోజుల ఉద్యమ ప్రణాళికతో ప్రజల్లోకి..

బీజేపీ రాష్ట్ర చీఫ్ కిషన్‌రెడ్డి



**హైదరాబాద్(శుభ తెలంగాణ):** ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైన సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడి, వచ్చే ఎన్నికల్లో తెలంగాణలో కమలం జెండా ఎగురవేసి తీరుతామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఇందు కోసం వంద రోజుల ఉద్యమ ప్రణాళికతో ప్రజల్లోకి వెళ్తున్నామని తెలిపారు. ఆదివారం రాష్ట్ర, హైదరాబాద్ పార్టీ కార్యాలయాల్లో బీజేపీ ముఖ్య నేతలతో నిర్వహించిన సమావేశాల్లో కిషన్‌రెడ్డి మాట్లాడారు. మజ్లిస్ ఆగడాలను నివారించి హైదరాబాద్‌లోని అన్ని నియోజకవర్గాలను బీజేపీ కైవసం చేసుకుంటుందని, ఇందు కోసం అందరూ కలిసి పనిచేయాలని కిషన్‌రెడ్డి పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వ

వివరాలు 2లో..

# వీఆర్‌ఏ వ్యవస్థ శాశ్వతంగా రద్దు..



రెవెన్యూ శాఖ సూపర్ న్యూమరీ పోస్టుల్లో క్రమబద్ధీకరణ..

వీఆర్‌ఏలు ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్..

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** రటి, మస్కూరు, లష్కర్ వంటి కాలం చెల్లిన పేర్లతో పిలువబడుతూ, భూస్వామ్య వ్యవస్థకు చిహ్నాలుగా మిగిలిన వీఆర్‌ఏ వ్యవస్థను శాశ్వతంగా రద్దు చేస్తూ ముఖ్యమంత్రి కేసీఆర్ చారిత్రక నిర్ణయం తీసుకున్నారు. రాష్ట్రవ్యాప్తంగా వీఆర్‌ఏలుగా పనిచేస్తున్న సిబ్బందిని రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టుల్లో క్రమబద్ధీకరించనున్నట్టు సీఎం తెలిపారు. మంత్రుల సబ్ కమిటీ సిఫారసుల మేరకు, నిబంధనలను

వివరాలు 2లో..

# డియర్ వాట్సాన్.. వలంటీర్ల బాస్ ఎవరు?

వాలంటీర్ల వ్యవస్థపై జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేస్తున్న విమర్శలు దుమారం రేపుతున్న విషయం తెలిసిందే. ప్రజల వ్యక్తిగత సమాచారం సేకరించమని వాలంటీర్లకు ఎవరు చెప్పారంటూ ఆయన నిలదీస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు చోట్ల వాలంటీర్లను నిలదీస్తున్న ఘటనలు కూడా చోటుచేసుకుంటున్నాయి. తాజాగా ఈ అంశంపై మరోసారి పవన్ ట్వీట్ చేశారు. మూడు ప్రశ్నలకు జగన్ సమాధానం చెప్పాలంటూ డిమాండ్ చేశారు.

"అందరి ఆందోళన ఒక్కటే.. మై డియర్ వాట్సన్! మీరు సీఎం అయినా, కాకపోయినా డేటా గోప్యత చట్టాలు అలాగే ఉంటాయి. కాబట్టి ఈ మూడు ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.

1.వాలంటీర్ల బాస్ ఎవరు?

2.ప్రజల వ్యక్తిగత డేటా సేకరించి ఎక్కడ భద్రపరుస్తున్నారు?

3.వాలంటీర్లు ప్రభుత్వ ఉద్యోగులు కానప్పుడు.. ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరించే అధికారం వారికి ఎవరిచ్చారు?"

అని జగన్‌ను పవన్ ప్రశ్నించారు. "వ్యక్తిగత సమాచారం ఎవరైనా ప్రైవేటు వ్యక్తి దగ్గర ఉంటే అది క్రైమ్" అంటూ గతంలో జగన్ చేసిన వ్యాఖ్యల తాలూకు వీడియోను షేర్ చేశారు.

# మైనార్టీలకూ లక్ష సాయం

- మొదటి పేజి తరువాయి

**బ్యాంకు లింకేజీ లేకుండానే..**

మైనార్టీ కార్పొరేషన్ ద్వారా ఎకనామిక్ సపోర్ట్ పథకం కింద అర్హులైన మైనార్టీలకు సబ్సిడీ రుణాలు అందజేయాలని ప్రభుత్వం గతంలోనే నిర్ణయించింది. రూ.లక్ష యూనిట్‌కు 80%, రూ.2 లక్షల యూనిట్‌కు 70% సబ్సిడీతో రుణాలను మంజూరు చేయాలని, మిగిలిన మొత్తాన్ని బ్యాంకు రుణంగా అందజేయాలని మార్గదర్శకాలు కూడా జారీ చేసింది. గత జనవరిలోనే దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ చేపట్టగా దాదాపు 2.16 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్ర ప్రభుత్వం తాజాగా అర్హులైన నిరుపేద మైనార్టీలందరికీ రూ.లక్ష సాయం అందజేయాలని నిర్ణయించింది. ఈ మొత్తాన్ని బ్యాంకులతో సంబంధం లేకుండా అర్హులైన మైనార్టీలందరికీ ఏకమొత్తంగా గ్రాంట్‌గా అందజేయాలని మార్గదర్శకాల్లో స్పష్టంచేసింది. ఇప్పటికే అందిన దరఖాస్తుదారులకు ఇది వర్తింపజేయడంతోపాటు, కొత్త దరఖాస్తులను స్వీకరించనున్నారు.

మైనార్టీల్లో చేతివృత్తిదారులకు ఎంతో ప్రయోజనం రాష్ట్ర జనాభాలో ముస్లింలు 12.6%, క్రిస్టియన్లు 1.3%, బుద్ధిస్టులు 1%, సిక్కులు 0.04%, జైనులు 0.75% మంది ఉన్నారు. వీరిలో అత్యధికులు చేతివృత్తులు, చిరువ్యాపారాలు చేస్తూ జీవనోపాధి పొందుతున్నారు. మైనార్టీలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు, సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తున్నది.

**మార్గదర్శకాలుజి**

ముస్లింలకు మైనార్టీ ఆర్థిక సహకార సంస్థ నుంచి, ఇతర మైనార్టీలకు క్రిస్టియన్ మైనార్టీ కార్పొరేషన్ నుంచి ఆర్థిక సహాయం అందజేస్తారు.

బీసీలకు అందజేసిన మాదిరిగానే పనిముట్ల కొనుగోలు, ఆధునికీకరణ, ముడిసరుకు కొనుగోలుకు మాత్రమే ఆర్థిక సాయం అందజేస్తారు.

ఈ పథకానికి 21 నుంచి 55 ఏండ్ల లోపు వారు అర్హులు. వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదు. కుటుంబంలో ఒక్కరికి మాత్రమే పథకం వర్తిస్తుంది. %ప్త్రీజూం:?/ంశీఎఎంఎష.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.ఱఅ% వెబ్‌సైట్ ద్వారానే దరఖాస్తులు స్వీకరిస్తారు.

కలెక్టర్ల నేతృత్వంలోని జిల్లా మానిటరింగ్, స్క్రీనింగ్ కమిటీ లబ్ధిదారులను ఎంపిక చేస్తుంది. ఆ జాబితాకు కలెక్టర్లు సంబంధిత జిల్లా మంత్రుల ఆమోదం పొందాల్సి ఉంటుంది.

పేదరిక నిర్మూలనే లక్ష్యం: కేసీఆర్

కులమతాలకు అతీతంగా పేదరికాన్ని పారద్రోలాలనే దార్శనికతతో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తున్నదని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు స్పష్టంచేశారు. మైనార్టీల అభివృద్ధి, సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉన్నదని ఆదివారం ఒక ప్రకటనలో పునరుద్ఘాటించారు. విద్య, ఉపాధి తదితర రంగాల్లో ఇప్పటికే పలు పథకాలను అమలు చేస్తూ మైనార్టీల్లోని పేదరికాన్ని, వెనకబాటును తొలగించేందుకు కృషి కొనసాగుతున్నదని తెలిపారు. ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమర్థవంతమైన కార్యాచరణ సత్ఫలితాలను అందిస్తున్నదని ఆనందం వ్యక్తంచేశారు. విభిన్న సంస్కృతులు, విభిన్న మత ఆచార, సంప్రదాయాలను సమానంగా ఆదరిస్తూ రాష్ట్రంలో గంగా జమున తహజీబ్‌ను కాపాడే ప్రక్రియ కొనసాగుతూనే ఉంటుందని స్పష్టం చేశారు. పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా రూ.లక్ష సాయానికి శ్రీకారం చుట్టామని తెలిపారు.

# బీసీలకు 34 టికెట్లు

- మొదటి పేజి తరువాయి

ఆ సభలోనే మహిళా డిక్లరేషన్‌ను ప్రకటించాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు. ఇక నేతల ఐక్యతను చాటేందుకు బస్సుయాత్ర నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ఇటీవల నిర్ణయించిన నేపథ్యంలో పీఏసీ సమావేశంలో ఈ అంశంపై చర్చించారు. దీనిపై సబ్‌కమిటీని నియమించారు. త్వరలో రాష్ట్రంలో బీసీ గర్జన సభను ఏర్పాటు చేసి, దానికి రాహుల్‌తోపాటు కర్ణాటక సీఎం సిద్దరామయ్యను కూడా ఆహ్వానించాలని వీహెచ్ ప్రతిపాదించారు.

**ఐదు స్థానాలో పార్టీని మెరుగుపరచుకోవాలి..**

పీఏసీ సమావేశంలోనే పార్టీ వ్యూహకర్త సునీల్ కనుగోలు రాష్ట్రంలో ఎంపీ స్థానాల వారీగా పార్టీ బలాబలాలపై నివేదికను చదివి వినిపించారు. ఐదు ఎంపీ స్థానాల పరిధిలో పార్టీ కాస్త వెనకబడి ఉందని తెలిపారు. మిగతా చోట్ల పార్టీ బాగా మెరుగుపడిందని, అధికారంలోకి వస్తామని అన్నారు. ఆ ఐదు ఆ స్థానాల్లో కూడా పార్టీని మెరుగుపరచుకోవాలని సూచించారు. నేతల మధ్య అంతరాలున్నాయని, సంప్రదింపుల ద్వారా వాటిని తొలగించుకోవాలని అన్నారు. కాగా, నేతలను సంప్రదించకుండానే పార్టీలో చేర్చుకోవడంపై సీనియర్ నేత రేణుకా చౌదరి అసంతృప్తి వ్యక్తం చేశారు. కేరళ మాజీ ముఖ్యమంత్రి ఊమెన్ చాందీ, ఉమ్మడి రాష్ట్ర మాజీ మంత్రి సి.రామచంద్రారెడ్డిల మరణం పట్ల సమావేశం సంతాపం ప్రకటించింది. మణిపూర్ ఘటనను ఖండిస్తూ.. అక్కడి ప్రభుత్వాన్ని సస్పెండ్ చేసి శాంతిని నెలకొల్పాలని పీఏసీ తీర్మానం చేసింది. కాగా, జీవో 111కు సంబంధించి నిజనిర్ధారణ కోసం కోదండరెడ్డి చైర్మన్‌గా, సంగిశెట్టి జగదీశ్వర్‌రావు కన్వీనర్‌గా ఏర్పాటైన టీపీసీసీ కమిటీ.. ఆదివారం తమ అధ్యయన నివేదికను రేవంత్‌రెడ్డికి సమర్పించింది.

**పొన్నం ప్రభాకర్ అనుచరుల ఆందోళన..**

ఎన్నికల కమిటీలో మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్‌కు చోటు దక్కకపోవడాన్ని నిరసిస్తూ ఆయన అనుచరలు గాంధీభవన్ ఎదుట ఆందోళనకు దిగారు. విద్యార్థి దశ నుంచీ పార్టీకి విశ్వాసంగా పని చేస్తూ.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన పొన్నం ప్రభాకర్‌కు పార్టీకి సంబంధించి ఏ ఒక్క కమిటీలోనూ స్థానం కల్పించకుండా అవమానపరుస్తున్నారని మండిపడ్డారు. పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే.. ఆందోళనకారులను కలిసి పొన్నం ప్రభాకర్‌ను త్వరలోనే కీలక కమిటీలో నియమించబోతున్నట్లు హామీ ఇచ్చారు. కాగా, కమిటీలో స్థానం దక్కకపోవడంపై చిన్నారెడ్డి, కుసుమ్‌కుమార్ కూడా అసంతృప్తితో ఉన్నట్లు చెబుతున్నారు. ఇదిలా ఉండగా.. వచ్చే అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో టిక్కెట్ల కేటాయింపులో తెలంగాణ ఉద్యమకారులకు ప్రాధాన్యం ఇవ్వాలని కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఆ పార్టీలో ప్రస్తుతం క్రియాశీలంగా ఉన్న ఉద్యమకారులు కోరారు. ఈ మేరకు ఆదివారం ఓ హోటల్లో తెలంగాణ ఉద్యమకారులు సమావేశం నిర్వహించి పలు తీర్మానాలు చేశారు. ఈ సమావేశంలో రాములు నాయక్, అద్దంకి దయాకర్‌తోపాటు పలువురు నేతలు పాల్గొన్నారు.

**టీఆర్టీ కోసం దీక్ష చేపడుతాం: కోమటిరెడ్డి**

ప్రభుత్వం తక్షణం టీఆర్టీ నోటిఫికేషన్ విడుదల చేయాలని, లేని పక్షంలో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని కాంగ్రెస్ ఎంపీ కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి హెచ్చరించారు. ఆదివారం టీఆర్టీ అభ్యర్థులు కోమటిరెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ బడుల్లో వేలాది టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నా ప్రభుత్వం ఎందుకు భర్తీ చేయట్లేదని ప్రశ్నించారు. టీఆర్టీపైన పార్టీలో చర్చించి ఇందిరాపార్కు వద్ద 48 గంటల దీక్ష చేపడతామన్నారు. ఈ నాలుగు నెలల్లో నోటిఫికేషన్ రాకుంటే వచ్చే కాంగ్రెస్ ప్రభుత్వంలో నెల రోజుల్లోనే నోటిఫికేషన్ తీసుకొస్తామన్నారు.

**కార్మిక హక్కులను కాలరాస్తున్నారు: భట్టి**

కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని బీఆర్ఎస్ ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయంటూ సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ధ్వజమెత్తారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా మినిమం వేజెస్ బోర్డు సమీక్ష చేయకుండా, కనీస వేతన చట్టం అమలు కాకుండా కార్మిక హక్కులను కాలరాస్తున్న బీఆర్ఎస్ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలంటూ కార్మికులకు పిలుపునిచ్చారు. గాంధీభవన్ ఆవరణలోని ప్రకాశం హాల్లో ఆదివారం జరిగిన అసంఘటిత కార్మిక, ఉద్యోగ కాంగ్రెస్ (కేసీసీ) సమావేశంలో ఆయన మాట్లాడారు. ఔట్‌సోర్సింగ్ విధానంతో బీఆర్ఎస్ ప్రభుత్వం శ్రమ దోపిడీకి పాల్పడుతున్నదని, కార్మికులకు సంబంధించిన రూ.10 వేల కోట్ల సెస్ నిధులను పక్కదారి పట్టిస్తున్నదని ధ్వజమెత్తారు. పేదల కోసం ఉపాధి హామీని, భవన నిర్మాణ కార్మికుల కోసం అనేక సంక్షేమ చట్టాలు తెచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే సంఘటిత, అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమం కోసం అనేక చట్టాలు తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేసీసీ చైర్మన్ ఉదిత్‌రాజు, మధుయాష్కీగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏ వ్యవస్థ శాశ్వతంగా రద్దు..

- మొదటి పేజి తరువాయి

అనుసరించి వీఆర్ఏల అర్హతలను ప్రకారం, మున్సిపాలిటీ, మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖల్లో సర్దుబాటు చేస్తూ వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేస్తున్నామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు.ఇందుకు ద సంబంధించిన ఉత్తర్వులను (సోమవారం) విడుదల చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం ఆదేశించారు. సామాజిక పరిణామ క్రమంలో మార్పులకనుగుణంగా, ప్రజల అవసరాలను అనుసరించి పాలకులు నిర్ణయం తీసుకోవలసి ఉంటుందని, కాలానుగుణంగా కనుమరుగవుతున్న వృత్తుల్లో పనిచేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు ప్రత్యామ్నాయంగా ఉద్యోగ భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలదేనని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఇదే రాష్ట్ర ప్రభుత్వ విధానమని, ఈ విధానాన్ని అనుసరించే వీఆర్ఏ వ్యవస్థను రద్దు చేస్తున్నామని సీఎం వివరించారు. రాష్ట్రంలో వీఆర్ఏ ల క్రమబద్ధీకరణ, సర్దుబాటు, స్థిరీకరణ తదితర అంశాలపై డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో సీఎం కేసీఆర్ ఆదివారం ఉన్నతస్థాయి సమీక్షా సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ మాట్లాడుతూ.. వ్యవసాయం అభివృద్ధి చెంది సాగునీటి విధానం అమల్లోకి వచ్చిన నాటి కాలంలో ప్రతి గ్రామంలో నీటి వ్యవస్థను సక్రమంగా నిర్వహించడంతో పాటు గ్రామ రెవెన్యూ తదితర అవసరాల కోసం ఏర్పాటైన గ్రామ సహాయకుల వ్యవస్థ నేటి వీఆర్ఏలుగా రూపాంతరం చెందిందని సీఎం తెలిపారు. ఆ విధంగా తరతరాలుగా సామాజిక సేవ చేస్తున్న వీఆర్ఏల త్యాగపూరిత సేవ గొప్పదని కేసీఆర్ కొనియాడారు. కాగా నేటి మారిన పరిస్థితుల్లో వీఆర్ఏల వృత్తికి ప్రాధన్యతా తగ్గిన నేపథ్యంలో, వారికి రెవెన్యూ శాఖలో సూపర్ న్యూమరరీ పోస్టులను కల్పించి, పర్మినెంట్ చేసి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకుంటామని సీఎం స్పష్టం చేశారు.

**'డిగ్నిటీ ఆఫ్ లేబర్'కు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం..**

తరతరాలుగా సమాజానికి సేవ చేస్తున్న గ్రామ సహాయకులకు (వీఆర్ఏలు) రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న సహాయం వారి వ్యక్తిగతంగా మాత్రమే కాదని, ఇది సమాజానికి చేస్తున్న సేవగా భావిస్తున్నామని సీఎం తెలిపారు. అట్టడుగు స్థాయి నుంచి త్యాగాలతో, శ్రమతో సమాజ శ్రేయస్సు కోసం పనిచేసే వారి కోసం తమ ప్రభుత్వం మానవీయ కోణంలో ఆలోచన చేసి నిర్ణయాలు తీసుకుంటుందని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. ఇప్పటికే ఎవరూ అడగకుండానే సమాజానికి సేవలు చేస్తున్న ఉద్యోగ వర్గాలకు జీతాలు పెంచి వారి సంక్షేమానికి పాటుపడిన విషయాన్ని సీఎం గుర్తు చేశారు. 'సఫాయన్నా..నీకు సలామన్నా..' అంటూ 'డిగ్నిటీ ఆఫ్ లేబర్'కు అత్యంత ప్రాధాన్యతనిస్తున్న ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వమని సీఎం చెప్పారు.

మా ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సీఎం కేసీఆర్‌కు ధన్యవాదాలు..

మస్కూరు తదితర పేర్లతో తమను తరతరాలుగా వెంటాడుతున్న సామాజిక వివక్షతో కూడిన విధుల నుంచి తమకు విముక్తి కల్పించి, ప్రభుత్వ ఉద్యోగులుగా పర్మినెంట్ చేసి, తమ ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన మీకెంతో రుణపడి ఉంటామని వీఆర్ఏ జేఏసీ నేతలు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## త్వరలోనే కేంద్రాన్ని గద్దె దించుతాం

- మొదటి పేజి తరువాయి

చెప్పారు. తెలంగాణపై కేంద్ర ప్రభుత్వం కక్ష కట్టిందని ఆరోపించారు. రాష్ట్రంలో వ్యవసాయ బోర్లకు మీటర్లు పెట్టకపోవడం వల్ల 21 వేల కోట్ల రూపాయలను కేంద్రం నిలిపివేసిందని, గడిచిన మూడేళ్లలో తెలంగాణకు రావాల్సిన డబ్బులు ఇవ్వలేదన్నారు. తెలంగాణలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను.. కేంద్ర ప్రభుత్వం కాపీ కొట్టి ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తోందని చెప్పారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకుందామన్నారు.

## వివేకా అల్లుడి వాంగ్మూలంలో వాస్తవం లేదు

హైదరాబాద్ :మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు విచారణలో భాగంగా సీబీఐకి సునీతా రెడ్డి భర్త రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలంపై వివేకా పీఏ కృష్ణారెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన వాంగ్మూలంలో వాస్తవం లేదని, తప్పుడు మాటలు మాట్లాడటం సరికాదని చెప్పారు. 2019 మార్చి 13న గూగుల్ టేకౌట్ ప్రకారం తనతో శివశంకర్ రెడ్డి ఉన్నారంటూ రాజశేఖర్‌రెడ్డి చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదన్నారు. "ఆ రోజు వైఎస్ వివేకా ఇంటి వాస్తు చూపించేందుకు సూర్యనారాయణ అనే వాస్తు నిపుణుడిని తీసుకువచ్చాను. ఆయన ఇంటిని పరిశీలించి చిన్న మార్పులు చేయాలని చెప్పారు. అదే సమయంలో శివశంకర్ రెడ్డి కూడా ఇంట్లో ఉన్నారని, అప్పుడు నేను ఫోన్ చేశానని రాజశేఖర్ రెడ్డి సీబీఐకి వాంగ్మూలంలో చెప్పడం సరికాదు" అని వివరించారు. "అసలు ఆరోజు శివశంకర్ రెడ్డి మాతో లేరు. నేను ఆయన్ను కలవలేదు. నాడు వివేకా ఇంట్లో ఉన్నది నేను, వాస్తు నిపుణుడు సూర్యనారాయణ మాత్రమే. ఆ సమయంలో రాజశేఖర్ రెడ్డికి కాదు కదా ఎవరికీ ఫోన్ చేయలేదు. మరొకరు లేరు, ఎవరికీ ఫోన్ చేయలేదు. కావాలంటే వాస్తు నిపుణుడు సూర్యనారాయణను కూడా విచారించుకోవచ్చు" అని కృష్ణారెడ్డి స్పష్టం చేశారు.

## భారత చైతన్య యువజన పార్టీ

ప్రముఖ వ్యాపారవేత్త రామచంద్ర యాదవ్ ఏపీలో కొత్త రాజకీయ పార్టీని ప్రకటించారు. ఆ పార్టీ పేరు భారత చైతన్య యువజన పార్టీ... సంక్షిప్తంగా బీసీవై పార్టీ. గుంటూరు జిల్లా నాగార్జున యూనివర్సిటీ ఎదురుగా ఈ సాయంత్రం ప్రజా సింహగర్జన సభ నిర్వహించారు. ఈ సభలో రామచంద్రయాదవ్ తన పార్టీ పేరును ప్రకటించారు. ఈ సభకు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మనవడు ప్రకాశ్ అంబేద్కర్, ఢిల్లీ వర్సిటీ ప్రొఫెసర్, బీసీ ఉద్యమకారుడు సూరజ్ మండల్ తదితరులు హాజరయ్యారు.

ఈ సభలో రామచంద్రయాదవ్ మాట్లాడుతూ, అన్ని వర్గాల ప్రజల ఆకాంక్షలను నెరవేర్చే లక్ష్యంతో బీసీవై పార్టీని ఏర్పాటు చేసినట్టు వెల్లడించారు. రాష్ట్రంలో అభివృద్ధి జరగాలంటే కొత్త రాజకీయ ప్రస్థానం మొదలవ్వాలని అన్నారు.

## కొత్త సీజేగా జస్టిస్ అలోక్ అరధే

- మొదటి పేజి తరువాయి

వేర్వేరుగా పుష్పగుచ్ఛాలు అందజేసి అభినందనలు తెలిపారు. తొలుత సీఎస్ శాంతికుమారి ఆహ్వానం మేరకు హైకోర్టు రిజిస్ట్రార్ జనరల్ సుజన ఈ నెల 19న రాష్ట్రపతి జారీచేసిన వారెంట్‌ను చదివి వినిపించారు. నూతన సీజేగా నియమిస్తూ రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము జారీచేసిన వారెంట్ ప్రతిని జస్టిస్ అరధేకు గవర్నర్ అందజేశారు. అనంతరం నూతన సీజేగా జస్టిస్ అలోక్ అరధే దైవసాక్షిగా ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి, డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, మంత్రులు మహమూద్ అలీ, వీ శ్రీనివాస్‌గౌడ్, మల్లారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్లమెంటరీపక్ష నేతలు కే కేశవరావు, నామా నాగేశ్వరరావు, జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎంపీ మన్నె శ్రీనివాస్‌రెడ్డి, రేవంత్‌రెడ్డి, రైతు బంధు సమితి రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీలు నవీన్‌కుమార్, సురభి వాణీదేవి, ఎమ్మెల్యేలు భేతి సుభాష్‌రెడ్డి, జీవన్‌రెడ్డి, అసెంబ్లీ కార్యదర్శి నర్సింహాచారి, డీజీపీ అంజనీకుమార్, హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, జస్టిస్ అరధే కుటుంబసభ్యులు, హైకోర్టు న్యాయమూర్తులు, రిటైర్డ్ న్యాయమూర్తులు, న్యాయాధికారులు, పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

**27కి చేరిన న్యాయమూర్తుల సంఖ్య**

ఆంధ్రప్రదేశ్ నుంచి బదిలీపై వచ్చిన జస్టిస్ కన్నెగంటి లలితను కర్ణాటక హైకోర్టుకు బదిలీ చేస్తూ ఇటీవల ఉత్తర్వులు వెలువడ్డాయి. ఛత్తీస్‌గఢ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పీ సామ్‌కోశాయ్ తెలంగాణ హైకోర్టుకు బదిలీపై రానున్నారు. నూతన ప్రధాన న్యాయమూర్తి రాకతో హైకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 27కి చేరింది.

**మధ్యప్రదేశ్‌లో లాయర్‌గా ప్రస్థానం**

మధ్యప్రదేశ్‌కు చెందిన జస్టిస్ అలోక్ అరధే 1964 ఏప్రిల్ 14న రాయ్‌పూర్‌లో జన్మించారు. బీఎస్సీ, ఎల్ఎల్‌బీ పూర్తిచేశాక 1988లో న్యాయవాదిగా ఎన్‌రోల్ అయ్యారు. 2007లో సీనియర్ న్యాయవాది అయ్యారు. రాజ్యాంగం, మధ్యవర్తిత్వం, కంపెనీ చట్టాల కేసులు వాదించటంలో విశేష అనుభవం గడించారు. 2009 డిసెంబర్ 29న మధ్యప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. 2016 సెప్టెంబర్ 1న జమ్ముకశ్మీర్ హైకోర్టుకు బదిలీ అయ్యారు. అకడి నుంచి 2018 నవంబర్ 17న కర్ణాటక హైకోర్టుకు బదిలీపై వెళ్లారు. జమ్ముకశ్మీర్, కర్ణాటక రాష్ట్రాల హైకోర్టుల్లో తాతాలిక ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వర్తించారు. కర్ణాటక నుంచి పదోన్నతిపై తెలంగాణ హైకోర్టు సీజేగా వచ్చారు. .

## తెలంగాణలో కమలం జెండా ఎగరేస్తాం


- మొదటి పేజి తరువాయి

వైఫల్యాలను ఎండగట్టాలని, ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాజీలేని పోరాటాలు చేయాలని సూచించారు. డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం, పింఛన్లు, రేషన్ కార్డుల జారీలో ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మంగళవారం ఇందిరా పార్కు వద్ద భారీ ధర్నా చేపడతామని కిషన్‌రెడ్డి ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమం సన్నద్ధతపై సమావేశంలో చర్చించారు. ధర్నాను విజయవంతం చేయాలని ఆయన పార్టీ నేతలకు పిలుపునిచ్చారు. కాగా, కిషన్‌రెడ్డి సోమవారం ఉదయం ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర హెూంమంత్రి అమిత్‌షాతో ఆయన భేటీ అయ్యే అవకాశం ఉందని పార్టీ వర్గాలు తెలిపాయి. అమిత్ షా ఈ నెల 29న ఖమ్మం పర్యటనకు రానున్న నేపథ్యంలో.. ఆ కార్యక్రమంపై కిషన్‌రెడ్డి, పార్టీ జాతీయ నేతలతో చర్చించనున్నారు. దీంతో పాటు రాష్ట్ర పార్టీలో తాజా పరిణామాలను అమిత్‌షా దృష్టికి తీసుకువెళ్లనున్నారు. పార్లమెంటు సమావేశాల దృష్ట్యా.. తన మంత్రిత్వ శాఖలకు సంబంధించిన ప్రశ్నలకు కిషన్‌రెడ్డి సమాధానం ఇవ్వాల్సి ఉంది. ఇందు కోసం ఆయన పార్లమెంటు సమావేశాలకు హాజరుకానున్నారు.

## గాంధీభవన్‌పై దండెత్తిన పొన్నం వర్గం

**హైదరాబాద్(శుభ తెలంగాణ):** కాంగ్రెస్‌లో ఎన్నికల కమిటీల ఏర్పాటు రగిల్చిన చిచ్చు తారస్థాయికి చేరింది. సీనియర్ నేత పొన్నం ప్రభాకర్‌కు ఏ కమిటీలోనూ చోటు దక్కకపోవడంపై ఆగ్రహంతో ఊగిపోయిన ఆయన అనుచరులు ఆదివారం గాంధీభవన్‌పై దండెత్తారు. భారీ సంఖ్యలో చేరుకున్న పొన్నం వర్గీయులు గాంధీభవన్‌లో బైఠాయించారు. బీసీ నేతలకు అన్యాయం చేస్తున్నారని ఆరోపిస్తూ.. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డితోపాటు కాంగ్రెస్ అధిష్ఠానానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఎప్పటి నుంచో పార్టీకి సేవచేస్తూ రాష్ట్రంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలుస్తున్న పొన్నం ప్రభాకర్‌ను విస్మరించడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ నేతకు న్యాయం చేయకుంటే పార్టీని వీడుతామని హెచ్చరించారు.మాజీ ఎంపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పొన్నం ప్రభాకర్‌కు జరిగిన అన్యాయంపై బీఆర్ఎస్ పార్టీ నేత దాసోజు శ్రవణ్ తీవ్రంగా స్పందించారు. రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో బీసీ నాయకులు బానిసల్లా బతుకుతున్నారనడానికి పొన్నం ప్రభాకర్ ఘటననే తాజా ఉదాహరణగా పేర్కొన్నారు. అస్తిత్వం కోసం కాంగ్రెస్ సీనియర్ నేతలే గాంధీభవన్ మెట్లెకి కొట్లాడాల్సిన అగత్యం రావడం అకడ కొనసాగుతున్న ఫ్యూడలిజంకు నిదర్శనమని తెలిపారు. 'చీమలు పెట్టిన పుట్ట లో పాములు చేరినట్టు'గా రేవంత్‌రెడ్డి లాం టి ఫ్యూడల్ శక్తులు గాంధీభవన్‌ను, కాంగ్రెస్ పార్టీని హస్తగతం చేసుకొని పొన్నం ప్రభాకర్, మధుయాష్కీ, పొన్నాల లక్ష్మ య్య, ప్రేమ్‌లాల్, నాగయ్య, జగదీశ్ నేత, నూతి శ్రీకాంత్, కేతురి వెంకటేశ్, కైలాష్ నేత లాంటి బీసీ నాయకులను అవమానిస్తున్నారని నిప్పులు చెరిగారు.

శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
24 జూలై 2023
www.subhatelangana.in

# చెప్పాడంటే..చేస్తాడంతే..!!

**ఒకటే మాట..ఒకటే లక్ష్యం**

**పేదరికం లేని నవ్యాంధ్ర దిశగా జగనన్న అడుగులు..**

**సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల నిర్మాణాలకు నేడు ఘనంగా శంకుస్థాపన**

**నెల రోజుల్లోనే రికార్డు స్థాయిలో ఇళ్ల నిర్మాణాలకు అంకురార్పణ**

**పేదలకు ఇళ్లు రాకుండా అడుగడుగునా అడ్డుకున్న చంద్రబాబు ముఠా**



**శుభ తెలంగాణ :**ముఖ్యమంత్రి జగనన్న మరో మహాత్తర కార్యక్రమాన్ని చేపట్టారు. సీఆర్డీఏ పరిధిలో ఇళ్ల స్థలాలు కేటాయించిన వారికి హుటాహుటిన ఇళ్ల నిర్మాణాలను జగనన్న ప్రభుత్వం చేపడుతోంది. దీనికి సంబంధించి ఇవాళ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఘనంగా నిర్మాణాలకు శంకుస్థాపనలు చేయనున్నారు.

ఆర్– 5 జోన్ లో పేదలు, బడుగు, బలహీనవర్గాలకు కుల మతాలకు అతీతంగా ఇళ్ల పట్టాలు కేటాయించడమే కాకుండా.. వాటి నిర్మాణాలకు సంబంధించి శంకుస్థాపనలు చేయడం నెల రోజుల్లోనే జరిగిపోవడం జగనన్న పాలనకు నిదర్శనం

## పెన్‌కౌంటర్



వ్యాసకర్త
పెదపాటి అమ్మాజీ
ఎస్సీ ( మాల) కార్పొరేషన్ ఛైర్ పర్సన్
ఆంధ్ర ప్రదేశ్

పేదలకు ఇళ్లు ఇస్తుంటే అడ్డుకోవడానికి తెలుగుదేశం పార్టీ, చంద్రబాబు నాయుడు, ఎంతగా అడ్డు పడ్డారో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. న్యాయస్థానాల్లో కేసులు వేయించారు. టీడీపీ గుండాల్ని పేదలపైకి ఉసిగొల్పారు. పేదలు ఎదగడం తెలుగుదేశం పార్టీకి ఏ మాత్రం ఇష్టం ఉండదు. ధనవంతులు ధనవంతులుగా, పేదలు పేదలుగానే ఉండాలనేదే టీడీపీ విధానమని ప్రజలకూ తెలుసు. గత ప్రభుత్వ హయాంలో సీఆర్డీఏ పరిధిలో జీవం లేదు. చంద్రబాబు ఇక్కడ రాజధాని అనే ఒక భ్రమను మాత్రం సృష్టించారు. సంపన్న వర్గాలు మాత్రమే ఉండాలనే ఉద్దేశం తో కుట్రలు పన్నారు. ఇక్కడ ఉన్న రైతులు, కూలీలు చంద్రబాబు ప్రభుత్వ హయాంలోనే వలస వెళ్ళి పోయారు. రైతుల ముసుగులో ఉన్న టీడీపీ నేతలు మాత్రమే ఇక్కడ ఆర్– 5 జోన్ లో ఉన్నారు. టీడీపీ నాయకులు ఎంతగా అడ్డుపడ్డా చివరికి న్యాయమే గెలిచింది. అమరావతిలో పేదలు ఉండటం ఇష్టంలేని చంద్రబాబు కేంద్రానికి, ఏజెన్సీలకు లేఖలు రాశారు. వచ్చే ఎన్నికల తరువాత టీడీపీ రాష్ట్ర రాజకీయాల్లో ఉండదు. టీడీపీ పేదల వ్యతిరేకిగా మిగిలిపోక తప్పదు.దఅన్ని సౌకర్యాలతో ఏ ప్రభుత్వం కూడా ఇప్పటి వరకు ఇలాంటి లే అవుట్లువేయలేదు. అన్నిసౌకర్యాలతో పూర్తి స్థాయిలో ఇళ్లు నిర్మించిన దాఖలాలు ఇప్పటి వరకు లేవు. పేదలకు మహా అయితే స్థలాలు ఇచ్చారు. రాజశేఖరరెడ్డి హయాంలో ఇళ్లు కట్టించి ఇచ్చే ఏర్పాట్లు చేశారు కానీ ఏ టు జడ్ ఆలోచనతో విశాలమైన రోడ్లుతో ఒక లే అవుట్ ఎలా ఉంటుందో అలాంటిది ప్రభుత్వం పూనుకుని పేదవాళ్లు ఉండటానికి అన్ని సౌకర్యాలు కల్పించి వాళ్లు ఆత్మగౌరవంతో ఉండే రకంగా తీర్చిదిద్దడం జరుగుతోంది. ఆరు నెలల్లో పేదలకు ఇళ్ల నిర్మాణాలు పూర్తి అవుతాయి. పేదల ఇళ్ల నిర్మాణంతో రూ.10వేల కోట్ల సంపద ఏర్పడుతుంది. పేదలు కోటీశ్వరులు కావడం ఖాయం. చంద్రబాబు నాయుడు కుళ్లికుళ్లి ఏడ్చి చావడం ఖాయం. జగనన్న పాలనలో ఏపీ వెలుగుతోంది. సంక్షేమపాలనలో పేదలు.. ధనవంతులుగా మారబోతున్నారు. జయహో జగనన్నా.

# పాలకుర్తి గడ్డ పై కదిలిన బహుజన దండు

**త్వరలో బీఎస్పీ 60రోజుల కార్యాచరణ ప్రకటన**

**బీఎస్పీ పాలకుర్తి అసెంబ్లీ అధ్యక్షులు జిలుకర రవికుమార్**

**పాలకుర్తి నియోజకవర్గం బీఎస్పీ సమీక్ష సమావేశం**

**ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు సిద్దన్న**



**పాలకుర్తి శుభ తెలంగాణ :**పోరాటాల గడ్డ పాలకుర్తిలో బహుజన దండు కదిలిందని, రానున్న 60 రోజుల కార్యాచరణ ప్రకటించి పాలకుర్తి నియోజకవర్గంలో నీలి జెండా ఎగరవేయడానికి బహుజనులను ఏకం చేస్తామని పాలకుర్తి నియోజకవర్గం బీఎస్పీ అధ్యక్షులు జిలుకర రవికుమార్ అన్నారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో ఏర్పాటు చేసిన బీఎస్పీ నియోజకవర్గ కమిటి సమీక్ష సమావేశానికి జనగామ జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం, జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దయ్య, నియోజకవర్గం ఇంచార్జీ రాపాక శ్రీశైలం, స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గం మాజీ అధ్యక్షులు దేవన్న, జిల్లా మాజీ అధ్యక్షులు యాసారపు ప్రవీణ్ పాలకుర్తి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి ఈదునూరి ప్రసాద్ అతిథులుగా పాల్గొని పాలకుర్తి నియోజకవర్గంలో బహుజన్ సమాజ్ పార్టీ బలోపేతంపై చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంచార్జీ నీర్మాల రత్నం మాట్లాడుతూ.. పోరాటల గడ్డ పాలకుర్తిలో ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, ఆదిపత్య పార్టీలు బహుజనులను మోసం చేసిన విషయం అందరికి తెలిసిందని,రాష్ట్రఅధ్యక్షులుగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజన్ సమాజ్ పార్టీ పగ్గాలు చేపట్టినప్పటి నుంచి ప్రతి ఒక్కరు బీఎస్పీని ఆదరిస్తున్నారని పేర్కొన్నారు. పాలకుర్తి గడ్డపై నీలిజెండా ఎగరవేయడానికి బీఎస్పీ కార్యకర్తలు రెట్టింపు స్థాయిలో పని చేయాలని సూచించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు బసవగళ్ల సిద్దన్న మాట్లాడుతూ.. రాష్ట్ర అధ్యక్షులు ముఖ్యమంత్రి అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజకవర్గంలో బీఎస్పీ జెండా ఎగరవేయడానికి ప్రతి ఒక్కరు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. రాబోయే రోజులలో తెలంగాణలో బీఎస్పీ అధికారంలోకి రావడం ఖాయమని , పాలకుర్తిలో కూడా బీఎస్పీ అభ్యర్థి గెలుపొందటం తథ్యమని తెలిపారు. అనంతరం నియోజకవర్గం అధ్యక్షులు జిలుకర రవికుమార్ మాట్లాడుతూ.. పాలకుర్తి నియోజకవర్గంలో బహుజనులు యుద్ధానికి సిద్ధంగా ఉన్నారని, ఆదిపత్య పార్టీలను తమ ఓటుతో ఓడించడానికి సమాయత్తమయ్యారని, వారికి తోడుగా త్వరలో పాలకుర్తి నియోజకవర్గం 60 రోజులు బీఎస్పీ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త మరింత ఉత్సాహంగా పనిచేసి పాలకుర్తి గడ్డ నుంచి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ , బెహెంజీ మాయవతికి బీఎస్పీ అభ్యర్థిని గెలిపించి బహుమతిగా అందజేద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గం పడమటింటి భాస్కర్, కార్యదర్శి రాపాక అనిల్ కుమార్, పాలకుర్తి మండల అధ్యక్షులు చెరిపెల్లి కుమార్, తొర్రూరు మండల అధ్యక్షులు సంపత్ కుమార్, రాయపర్తి మండల అధ్యక్షులు రంజిత్ కుమార్, తొర్రూర్ మండల మహిళ కన్వీనర్ రాజేశ్వరి, దేవరుప్పుల మండల ప్రదాన కార్యదర్శ నల్ల శ్రీనివాస్,పెద్ద వంగర్ రాంపాక కిరణ్ కుమార్,పాలకుర్తి మండల కార్యవర్గం, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని



**శుభ తెలంగాణ పల్నాడు జిల్లా ప్రతినిధి జూలై 24:**సోమవారం అమరావతిలో జరగనున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి పర్యటనను పురస్కరించుకొని జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించిన రాష్ట్ర వైద్య, ఆరోగ్యశాఖ మంత్రివర్యులు విడదల రజిని, రాష్ట్ర గృహ నిర్మాణ శాఖమంత్రి జోగి రమేష్, మున్సిపల్ శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, ఎమ్మెల్సీ మరియు ముఖ్యమంత్రి ప్రోగ్రాం కోఆర్డినేటర్ తలశిల రఘురాం మరియు ప్రజాప్రతినిధులు ఉన్నతాధికారులు..

# బహుజన్ అడ్వకేట్స్ సమాజ్ (బాస్) రాష్ట్ర అధ్యక్షులుగా న్యాయవాది పోలె విష్ణు ఎన్నిక...

- **మణిపూర్ రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించి, ప్రజలకు రక్షణ కలిపించాలి -బాస్....**
- **మణిపూర్ సంఘటపై రాష్ట్రపతి జోక్యం చేసుకోని ,రాష్ట్రపతి పాలన విధించాలి -బాస్...**

**హైదరాబాద్, జూలై 23,(శుభ తెలంగాణ)**తెలంగాణ రాష్ట్రం,హైదరాబాద్ నందు బాస్ రాష్ట్ర ఆడక్ కమిటీ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీని ఎన్నుకోవడం జరిగింది.బహుజన అడ్వకేట్ సమాజ్( బాస్) రాష్ట్ర అధ్యక్షుడిగా పోలె విష్ణు,రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా గుంటి కార్తీక్,మాదారం మంజులదేవి, రాష్ట్ర ఉపాధక్షులుగా,పర్వత సుమిత్ర దేవి, అరేకంటి శ్రీనివాస్, రాష్ట్ర సహాయ కార్యదర్శులుగా పోతురాజు కిరణ్, నిర్మల,కార్యదర్శులుగా ఎర్ర కృష్ణ, కేరిత్ కుమారి,రాష్ట్ర కోశాధికారిగా బి.గోవర్ధన్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా పుల్లయ్య, అంబాల రాజు,దేవి,రాకేష్, రాము,శ్రీనివాస్ మరియు గౌరవ సలహాదారులుగా చందులాపురం భూపతి,వలిగొండ విజయరాజు,నక్క యాదీశ్వర్, కొమరయ్య, ఆకుల బిక్షపతి మొదలైన సభ్యులు ఎనికైనారు.ఈ సమావేశంలో బాస్ రాష్ట్ర అధ్యక్షులు పోలె విష్ణు న్యాయవాది మాట్లాడుతూ దేశంలో ఆరాచక మత పాలన జరుగుతుందని, భారతమాత చెరపట్టి నగ్నంగా ఊరెగించి,సామూహిక అత్యాచారం చేసి హత్యలు చేస్తూ ఉగ్ర చర్యలకు పాల్పుతున్నారని,మణిపూర్ మహిళలకు రక్షణలేదని, అక్కడ ఇంటర్నెట్ తొలగించి, చర్చీలను, ఇళ్లను తగుల బేడుతున్నారని, దేశ ప్రజలకు రక్షణ కలిపించలేని భారత ప్రధాని నరేంద్రమోడీ, హెూంశాఖ మంత్రి అమిత్ శా, మణిపూర్ ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని, వెనువెంటనే రాష్ట్రపతి తన రాజ్యాంగ అత్యవసర హక్కులను ఉపయోగించి యుద్ధ ప్రాతిపదికన రాష్ట్రపతి పాలన విధించి, స్థానిక పోలీసుల ఆయుధాలను స్వాదదీన పరచుకొని, మిలిటరీ బలగాల రక్షణలో మణిపూర్ కు రక్షణ కలిపించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో బాస్ గౌరవ సలహా దారులు వలిగొండ విజయరాజు మాట్లాడుతూ బిజెపి ని తరిమికొట్టకపోతే రాజ్యాంగం తొలగిపోతదని, రాష్ట్రపతి తన అధికారాలన్ని ఉపయోగించి ప్రజలకు రక్షణ కలిపించాలని పిలుపునిచ్చారు. బాస్ రాష్ట్ర సలహా దారులు ఎన్. యాదీశ్వర్ మాట్లాడుతూ ఎక్కడ స్త్రీ గౌరవింప బడుతదో అక్కడ సమాజం మానవీయ విలువలతో, సిరి సంపదలతో వర్ధిల్లుతుందని, తక్షణమే మణిపూర్ సంఘటన నిందితులను అరెస్ట్ చేసి, తక్షణమే రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.త్వరలోనే అఖిలపక్ష సమావేశం నిరహిస్తామని బాస్ రాష్ట్ర కమిటీ తెలియజేసింది.






# డోర్నకల్ మండలంలో 28 నుంచి గ్రామ గ్రామంలో ఎమ్మెల్యే రెడ్యానాయక్ పర్యటన





**డోర్నకల్ జులై 23 శుభ తెలంగాణ :**ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామ గ్రామానికి అందేలా చూడాలని సంబంధిత అధికారులకు ఆదేశించిన ఎమ్మెల్యే డిఎస్ రెడ్యా నాయక్. ఆదివారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామంలోని శ్రీ సాయి రెడ్డి ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ డోర్నకల్ మండల, పట్టణ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వచ్చిన డోర్నకల్ శాసనసభ్యు లు డిఎస్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ డోర్నకల్ మండలంలో 28వ తారీకు నుండి ప్రతి గ్రామ గ్రామాన పలు అభివృద్ధి పనులు ప్రారంభోత్సవ,శంకుస్థాపనలు చేస్తూ బిఆర్ఎస్ ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గ్రామ ప్రజా సమస్యలు పరిష్కరిస్తూ పది రోజులు పాటు పర్యట నిర్వహించడం జరుగుతుందని ఆయన అన్నారు. గ్రామాల్లో పర్యటించేటప్పుడు ఎలాంటి సమస్యలు తలెత్తుకుండా సంబంధిత శాకాల అధికారులు ముందుగానే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు కూడా తమ గ్రామాలలో సంక్షేమ పథకాలు వివరిస్తూ, గ్రామాన్ని పారిశుధ్యం చేయాలని అన్నారు. గత మే 20 నుండి నియోజవర్గంలో అన్ని మండలాల్లోనూ గ్రామ గ్రామాన ప్రజల్లో మమేకమై ప్రజా సమస్యలు తెలుసుకొని పరిష్కరిస్తూ పర్యటన చేస్తున్నామని అదేవిధంగా డోర్నకల్ మండలం కూడా ప్రతి గ్రామానికి గృహ లక్ష్మీ పథకం కింద రెండు పడకల ఇండ్లు, సీసీ రోడ్లను ఇస్తామని ఎమ్మెల్యే రెడ్యా అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నున్న రమణ, జడ్పిటిసి కమల రామనాథం,ఎంపీపీ డిఎస్ బాలు నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విద్యాసాగర్, మున్సిపల్ చైర్మన్ వంకుడోత్ వీరన్న, వైస్ చైర్మన్ కోటిలింగం, వైస్ ఎంపీపీ తుమ్మ వెంకటరెడ్డి, సొసైటీ చైర్మన్ బిక్షం రెడ్డి, వైస్ చైర్మన్, మహిళా అధ్యక్షురాలు హైమావతి, మండల ఉపాధ్యక్షులు కళ్ళేపు సతీష్ కుమార్ గౌడ్, మేకపోతుల శ్రీనివాస్ గౌడ్, మాజీ జెడ్పిటిసి గొర్ల సత్తిరెడ్డి, సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు బోయినపల్లి వెంకన్న, వివిధ గ్రామాల సర్పంచులు సిహెచ్ సమ్మిరెడ్డి, సునీత వీరన్న, పగడా లంజయ్య, రాంప్రసాద్, ఎంపీటీసీలు భూక్య శ్రీను,మండల యూత్ అధ్యక్షుడు అంగోత్ హరీష్, టౌన్ అధ్యక్షుడు వెంకటేష్, సోషల్ మీడియా ఇన్చార్జ్ అర్జున్,బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు కో ఆప్షన్ నెంబర్లు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైశ్యులు- ఆత్మగౌరవం... హక్కులసాధన అంశంపై చర్చగోష్టి..


- వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలి..
- వైశ్య వికాస వేదిక డిమాండ్..



**ఎల్బీనగర్, జులై 23 శుభ తెలంగాణ :** వైశ్య కమిషన్ ఏర్పాటు చేయాలని, ఈడబ్ల్యూఎస్ లో ఏబిసిడి కేటగిరీలు చేయాలని వైశ్య వికాస వేదిక డిమాండ్ చేసింది. నేడు వేదిక వ్యవస్థాపక చైర్మన్ డాక్టర్ లయన్ కాచం సత్యనారాయణ గుప్త ఆధ్వర్యంలో వైశ్యులు- ఆత్మగౌరవం... హక్కుల సాధన అంశంపై చర్చ గోష్టి జరిగింది. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 300 మందికి పైగా జర్నలిస్టులు, టీచర్లు, అడ్వకేట్లు హాజరై ఈ గోష్టిలో వైశ్యుల ఆత్మగౌరవం, హక్కులు, రాజకీయ వాటాలు తదితర అంశాలపై తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జగదీశ్వర్ గోష్టికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తెలంగాణ ఆర్యవైశ్య మహాసభ మహిళా విభాగ్ అధ్యక్షురాలు ఉప్పల శారద, ప్రధాన కార్యదర్శి కాచం సుష్మ, కోశాధికారి కల్వ సుజాత అతిధులుగా హాజరై కార్యక్రమం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మేధోమథనం జరిగింది. వైశ్యుల ఆత్మగౌరవ గౌరవం కోసం సభఏడు తీర్మానాలను ఆమోదించింది. 1. వైశ్య కమిషన్ ఏర్పాటు, 2.ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వర్గీకరణ, 3. జనాభా దామాషా ప్రకారం రాజకీయ వాటా , 4. వైశ్య కార్పొరేషన్ ఏర్పాటు 5. వైశ్య విద్యార్థుల కోసం ప్రత్యేక విదేశీ విద్యానిధి పథకం ఏర్పాటు, 6. వైశ్య బంధు పథకం 7. వైశ్యుల జనసంఖ్య ఆర్థిక సామాజిక స్థితిగతులపై సమగ్ర కుటుంబ సర్వే లోని వివరాలు ప్రకటించాలన్న తీర్మానాలను సభ్యుల హర్షద్వానాల మధ్య ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ అంశాలపై తదుపరి కార్యాచరణను రెండు వారాల్లో ప్రకటిస్తామని కాచం సత్యనారాయణ గుప్త తెలిపారు. ఈ కార్యక్రమంలో వైశ్య వికాస వేదిక ట్రస్టు సభ్యులు నెలంట్టి మధు,నంగునూరు రమేష్, వనపర్తి కిషన్ గుప్త,కాచం సాయి, బల్లు చంద్రప్రకాష్, పబ్బ శ్రీనివాస్, బుక్కా ఈశ్వరయ్య, కొడుమూరి దయాకర్, మేడం బాలకృష్ణ, కేవీ ప్రతాప్, ప్రేమ్ గాంధీ, మాశెట్టి అనంతరాములు కాచం శేఖరే, వందనపు అర్థం శ్రీనివాస్ కురా రమేష్ రాంబాబు కాచం శ్రీనివాస్, కొత్త రవి, చందుగుప్తా, సూరిశెట్టి సురేష్, రమేష్,రాజు దాచేపల్లి రమేష్త, తదితరులు పాల్గొన్నారు.

# ఎటువంటి సిగ్నల్ లేకుండా రోడ్డుపై ఆపిన లారీ

**ఢీ కొట్టి వ్యక్తి మృతి**



**టేకులపల్లి జూలై 23 శుభ తెలంగాణ :** ఎటువంటి సిగ్నల్ లేకుండా రోడ్డుపై ఆపిన వారిని వెనుక నుంచి ఢీకొన్న ద్విచక్ర వాహనం దాని పైన ఉన్న వ్యక్తి మృతి చెందిన మండలంలో చోటు చేసుకుంది. టేకులపల్లి ఎస్సై రమణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం టేకులపల్లి మండలం మద్దిరాల తండా గ్రామానికి చెందిన గంగావత్ రాములు (46) అనే తాపీ మేస్త్రి శనివారం రాత్రి 7 గంటల సమయంలో టేకులపల్లి మండల కేంద్రం నుంచి ఇంటికి తిరిగి వెళుతున్న క్రమంలో దాస్ తండా గ్రామం చివరిలో రాత్రి ఎటువంటి సిగ్నల్ లేకుండా రోడ్డుపై ఆపి ఉన్న లారీని వెనకనుంచి వచ్చి మోటార్ సైకిల్ పై వెళ్తున్న రాములు ఢీకొట్టగా రాములుకి తీవ్రమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు కుమారుడు గంగావత్ శ్యామ్ లాల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమణారెడ్డి తెలిపారు.

# బిజేపిని గద్దె దించడం ద్వారానే దేశంలో శాంతి




**కాంగ్రెస్ నేతలు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, గడ్డం శ్రీనివాస్ మరియు వామపక్ష నేతలు దర్శనం యాదగిరి, చింతా యాదయ్య, శివన్నారాయణ, ప్రవీణ్, బీఎస్పీ చీరాల జంగన్న, బిర్రు యాకస్వామి, రచయిత షేక్ మీరా స్పష్టం.**

**ముస్లిం కమిటీ ఎం.డి.పాషామియా, క్రిష్టయన్ ఆనంద్ ఫాస్టర్ ఆధ్వర్యంలో బారిగా తరలివచ్చిన జనం.**

**మణిపూర్ అత్యాచార బాధితులకు సంఘీభావం తెలియజేస్తూ జవహర్ నగరులో జరిగిన బారీ మౌన ప్రదర్శన.**

**శుభ తెలంగాణ జులై 24 మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా :** మణిపూర్ కుకీ గిరిజన మహిళలపై జరిగిన అమానుష సామూహిక అత్యాచారాలకు వ్యతిరేకంగా ఆదివారం రోజు మౌన ప్రదర్శన జరిగింది. 2023 జూలై 23 ఆదివారం రోజు కాప్రా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్, బాలాజీనగరులో కోళ్ళఫారం బస్టాండ్ నుండి అంబేద్కర్-జగ్జీవన్ రావ్ విగ్రహాల వరకు జవహర్ నగర్ ప్రజా సమస్యల సాధన కమిటీ ఆధ్వర్యంలో జరిగిన మౌన ప్రదర్శన కమిటీ కన్వీనర్, కార్మిక మహిళా సమాఖ్య అధ్యక్షురాలు షేక్ మస్తాన్ బీ అధ్యక్షతన జరిగింది. ఈ మౌన ప్రదర్శనలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలకు చెందిన నేతలు, కార్యక్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. మణిపూర్ లో మహిళలను నగ్నంగా ఊరేగించి, హత్యలు, అత్యాచారాలకు దిగడం అమానీయమైన, హేయమైన పైశాచిక చర్యలను కేంద్రంలో బిజేపి నరేంద్ర మోదీ, అమిత్ షాలు నిమ్మకు నీరెత్తినట్లుగా ఉండిపోయిందని ఎండగట్టారు. ఇలాంటి ప్రభుత్వం రాబోయే ఎన్నికల్లో కూడా అధికారంలోకి వస్తే మానవత్వం మంటకలిసి పోతుందని హెచ్చరించారు. అందుకే మణిపూర్ రాష్ట్రంతోపాటు దేశంలో శాంతి నెలకొనాలంటే తక్షణం బిజేపిని గద్దె దించడం ద్వారానే అది సాధ్యం అని కాంగ్రెస్ పార్టికి చెందిన నేతలు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, వజ్రేష్ యాదవ్, గడ్డం శ్రీనివాస్, వామపక్ష పార్టీలకు చెందిన సిపిఐ దర్శనం యాదగిరి, సిపిఎం చింతా యాదయ్య, శివన్నారాయణ, సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంథా ప్రవీణ్, బీఎస్పీ నేతలు చీరాల లింగన్న, బిర్రు యాకస్వామి తదితరులు స్పష్టం చేశారు. మణిపూర్ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రదాని నరేంద్రమోదీ, మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామాలు చేయాలని డిమాండ్ చేశారు. బిజేపి పాలిత రాష్ట్రాల్లో మహిళలకు రక్షణ లేకుండా పోవడం ప్రపంచ దేశాల ముందు దేశం సిగ్గుపడుతుందని ఐద్వా విజయ, మాదవి, పీఓడబ్ల్యూ ఎం.పుణ్యవతి, లక్ష్మిబాయి, సావిత్రి బాయ్ పూలే మహిళా సంఘం అల్లూరి సావిత్రి, కాంగ్రెస్ మహిళా సంఘం ఎం.లత, రజిత, అనంతలక్ష్మీ తదితర మహిళా సంఘ నేతలు ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ మల్లెపూల శ్రీకాంత్ యాదవ్, ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్.ఎం.డి.పాషామియా,టి.కాలేషా, క్రిష్టయన్స ఫాస్టర్ ఆనంద్, ఆమ్ ఆద్మీ పార్టీ మోఇన్, టివిఐవి మబ్బు బాలు, జంబుద్వీప జనసమితి ఎర్ర యాదగిరి, విశ్వకర్మ హక్కుల సమితి మారోజు వీరన్న, ఇఫ్టూ షేక్ షావలి తదితరులు బారిగా తరలి వచ్చిన ప్రజలను నుద్దేశించి ప్రసంగిస్తూ బిజేపి, ఆర్ఎస్ఎస్ లాంటి మతతత్వ శక్తుల సంస్థలలో కొనసాగుతున్న ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఇతర మైనారిటీ వర్గాల ప్రజలు ఇప్పటికైన వాస్తవాలు గ్రహించి, భయటకు రావాలని విజ్ఞప్తి చేశారు. డాక్టర్ బాబాసాహేబ్ అందించిన భారత రాజ్యాంగ వ్యవస్థను మనువాద బ్రాహ్మణీయ పాలకులు భ్రష్టు పట్టిస్తున్నాయని గుర్తు చేశారు. ప్రజాస్వామ్య లౌకిక స్పూర్తికి భిన్నంగా వ్యవహరించె ఏ పాలక పార్టికి అయినా ప్రజల చేతిలో చావుదెబ్బలు తప్పవని ఘాటుగా హెచ్చరించారు. ఇప్పటికైన మణిపూర్ అత్యాచారా హంతక మూకలను వెంటనే గుర్తించి, చట్టపరమైన చర్యలతో పాటు దీనికి సహకరించిన సంబందిత పోలీసు అధికారులు, ప్రజాప్రతినిధులపై కూడ వదిలి పెట్టకూడదని గుర్తుచేశారు. ప్రదర్శన ముగింపు అనంతరం అంబేద్కర్-జగ్జీవన్ రావ్ విగ్రహాలకు పుష్పాంజలలతో భారత రాజ్యాంగాన్ని కాపాడుకొందాం, బిజేపి పాలిత రాష్ట్రాల్లో మహిళల మాన, ప్రాణ రక్షణకు పాటుపడుదాం, బిజేపికో హఠాయింగే దేశ్ కో బచాయింగే అని నినదించారు.కాంగ్రెస్ వర్కింగ్ ప్రసిడెంట్స్ ఎం.కిరణ్ కుమార్, కొత్తకొండ వేణు, మందుల గోపాల్, బీసి సెల్ గజ్వేల్ శంకర్, సుగుణ, ధనమ్మ, వహీద్, గౌస్, అను మమత తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘీబావం తెలియజేసారు.

# తనిఖీలు లేవు:...!అనుమతిలేకుండా ఎరువుల యదేచ్ఛగా అమ్మకాలు ..?

## చూసి చూడనట్లు సంబదిత అధికారులు..!



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:..మండలంలో అనుమతి లేకుండా ఎరువులు అమ్మకాలు జోరుగా సాగుతున్నట్లు రైతులు పెద్ద ఎత్తున ఆరోపిస్తున్నారు. ప్రతి సంవత్సరం నకిలి విత్తనాలు, ఎరువులు , పురుగుమందుల బారిన పడి అనేక మంది రైతులు నష్ట పోతున్నారు. ప్రతి సీజన్ కు ముందు అధికారులు నకిలి మందులు పురుగుమందులు , ఎరువులు అమ్మితే పిడీ యాక్టు కేసులు పెడతామని చెప్పడం పరిపాటిగా మారింది . మండలంలో వ్యసాయ అధికారులు , పోలీసులు ఎరువులు షాపుల వారితో సమావేశాలు పెట్టడం చేసి వారిగి మార్గదర్శనం చేసినా క్షేత్ర స్థాయిలో ఎక్కడా అమలు కావడం లేదని తెలుస్తుంది . ఎరువులు షాపుల వారు రైతులకు ఎరువులు విక్ర యించాలంటే సంబదిత ట్రేడింగ్ కంపెనీ నుండి ఇన్ వాయస్ బిల్ , జిఎస్ టి బిల్ లు, ఈపాస్ మిషన్ ద్వారా ఎరువులు రైతుల నుండి బయో మెట్రిక్ లేదా ఆదార్ ద్వారా అమ్మకాలు, వర్జినల్ బిల్లు , స్టాక్ బుక్ రికార్డు చేసి అమ్మకాలు జరగాలని రైతులు పేర్కొంటున్నారు .

బయ్యారం మండలకేంద్రంలో కొన్ని ఫెర్టి లైజర్ షాపులో రైతులకు ఎరువులు అనుమతి లేకుండా విక్రయాలు చేపడుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి . షాపులో ఈపాస్ ద్వారా కాకుండా , ఎరువులకు సంబదించిన ఇన్ వాయస్ బిల్లు లేకుండా యూరియా, డిఏపి, 20.20 గ్రోమోర్, జిల్లాలో ఇరత మండలాల్లో రైతు సొసైటి కేంద్రాల, గ్రోమోర్, ఆగ్రో షాపుల నుండి వారు ఏర్పాటు చేసుకున్న వాహనాలలో ఎరువులను తెచ్చుకొని, ఎక్కువ రేట్లకు ఎరువులు అమ్ముతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. మండలంలో ఎరువులు , విత్తనాలు డీలర్ అనుమతి తీసుకొని , ఒక షాపుకు వచ్చిన ఎరువులు వేరే ప్రాంతాలలో వారి బందువుల షాపులలో ఎరువులు దిగుమతి చేసుకొని, ఎరువుల బస్తాకు 50 నుండి 100 రూపాయలకు ఏజెన్సీ గ్రామాలలో వారి డీలర్ షాపుల నుండి తెర చాటున అక్రమదందాలకు పాల్పడుతూ, రైతులను నిలువునా దోపిడి చేస్తున్నట్లు మండల రైతులు ఆరోపిస్తున్నారు .

దీనిపై మహబూబాబాద్ ఏడిఏ లక్ష్మినారాయణ ను వివరణ కోరగా రైతులకు ఎరువులు ప్రభుత్వం నిర్ణయించిన రేట్లకు , ఈ పాస్ మిషన్ ద్వారా , ఎరువులు షాపులు వారు రైతులకు అమ్మకాలు చేయాలని అలా కాకుండా చేస్తే వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామని, మండలంలో ఎరువుల షాపుల స్టాక్ రికార్డులు పరిశీలన చేస్తున్నామని అన్నారు.

# నల్ల బెల్లం, గుడుంబా పై ఉక్కు పాదం.

- అక్రమ మద్యం స్వాధీనం.
- ఎస్సై రాణా ప్రతాప్.




**నిగూడూరు మహబూబాబాద్ శుభ తెలంగాణ :**రోజురోజుకు గుడుంబా అమ్మేవారు ఎక్కువ అవుతున్న కొద్ది తాగే వారు కూడా అదే స్థాయికి దిగజారుతున్నారని గూడూరు మండల ఎస్సై రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో గూడూరు మండల పాటిమిది తండా, లక్ష్మీపురం గ్రామాలలో సెర్చ్ నిర్వహించడం జరిగింది. అధికంగా అక్రమ వ్యాపారులు బెల్లం అమ్మడానికి వక్రపు మార్గాలు ఏర్పరుచుకొని ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారని ఇకనైనా నల్ల బెల్లం అమ్మకాలు తగ్గించుకోవాలని ఆయన అన్నారు. ఈ సర్చ్ లో 500 కేజీల నల్ల బెల్లం, పట్టిక 15 కేజీలు, 35 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడం జరిగింది. సరైన పత్రాలు లేకుండా నడుపుతున్న 26 బైకులు మరియు 01 ఫోర్ వీలర్ వాహనాన్ని సీజ్ చేయడం జరిగింది. బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారిపై కేసులు నమోదు చేసి మధ్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగింది. ఈ సర్చ్ లో కొత్తగూడెం ఎస్ఐ నగేష్, గంగారం ఎస్సై దిలీప్, ట్రైనింగ్ ఎస్సై వంశీధర్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సంఘం బలోపేతానికి కృషి...

## పద్మశాలి సంఘం- జిల్లా అధ్యక్షుడు ఇరుకుల్ల ఆంజనేయులు


**శుభ తెలంగాణ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా :** కొమురం భీం జిల్లా// పద్మశాలి సంఘం బలోపేతానికి అందరి సహాయ సహకారాలతో కృషి చేస్తానని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఆంజనేయులు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని పద్మశాలి భవనంలో నూతనంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులను ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అన్ని మండలాల మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, కోశాధికారుల నిర్ణయం మేరకు నిర్ణయించిన జిల్లా ఎన్నికలలో పాల్గొన్న తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాన కార్యదర్శిగా గడదాసు మల్లయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. పద్మశాలీల చైతన్యం కోసం తమ వంతుగా శయ శక్తుల కృషి చేస్తామని తెలిపారు. త్వరలోనే జిల్లా కార్యవర్గ కూర్పును ఏర్పాటు చేసుకొని మండలాల్లోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన అధ్యక్ష, కార్యదర్శులను శాలువాలు, పూలమాలతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటీ నిర్వాహకులు హనుమాన్ల శ్రీకాంత్, వడ్నాల వెంకన్న, గాజర్ల శైలేందర్, దాసరి తిరుపతి, సంఘం నాయకులు మారిన వెంకటేశ్వర్లు, చిప్ప సురేష్, నల్ల కనకయ్య ,గుండా శంకర్, చిందం చంద్రయ్య, కోమటిపల్లి లింగయ్య, కొంగ సత్యనారాయణ, రాపల్లి సదానందం, అల్లే శ్రీకాంత్, బొద్దున చందు, జంజరాల సంజీవ్, భోగ సత్యనారాయణ, దుబ్బ సత్యనారాయణ, రాంపల్లి విజయ, ఇరుకుల్లా మంగ, చెన్నూరి సునీత, గడదాసు రోజా, రుచిత ,జంజరాల శోభ, వంగరి ప్రవీణ్, హనుమన్ల శంకర్, వనమల ధర్మయ్య, వనం మధుకర్, రోహిదాస్, గుండు రమేష్ ,ఇరుకుల్ల ప్రసాద్, తేలి మోహన్, జంజరాల శ్రీనివాస్, అనుమల రవీందర్, పసుపు నూరి రవి, గుండేటి వీరస్వామి, పొన్న రామచందర్, వెంకటేష్, తిరుపతి వల్లాల నారాయణ, పవన్, గడదాస్ కుమార్, సిరిపురం భద్రయ్య, శ్రీకాంత్, బంక వంశీ తదితరులు పాల్గొన్నారు.



శుభ తెలంగాణ
RNI-TELTEL/2017/72695
ఉన్నది ఉన్నట్టుగా రాసే తెలుగు దినపత్రిక
సోమవారం | మేడ్చల్
24 జూలై 2023
www.subhatelangana.in


# అమ్మయ్య మా బాధలు తీర్చారు, మల్లంపేట్ కొత్తకుంట చెరువు కాలనీ ప్రజలు,

## అధికారులకు,స్థానిక కౌన్సిలర్ సంధ్య హనుమంత్ రావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు..



**కుత్బుల్లాపూర్ జూలై 23 శుభ తెలంగాణ** :కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపల్ పరిధిలోని మల్లంపేట్ 22వ వార్డులో కొత్త కుంట చెరువు ఈ మధ్య కురుస్తున్న భారీ వర్షాలకు నీట మునిగిన దాదాపు 50 నుంచి 55 ఇల్లు పూర్తిగా జలమయంగా గత రెండు రోజుల నుంచి మారాయి అధికారులు స్థానిక కౌన్సిలర్ సంధ్యా హనుమంత్ రావు వెంటనే స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా తగిన జాగ్రత్తలు తీసుకున్నారు.అనంతరం జలమయంగా మారిన కొత్త కుంట కాలనీ ఇళ్లల్లోకి వచ్చిన నీరు వర్షం తగ్గుముఖం పడడంతో వర్షం నీరు బయటకు పంపించడం జరిగింది.స్థానిక ప్రజలు వారి వారి ఇళ్లల్లోకి వెళ్లి ధైర్యంగా ఉన్నారు. అలాగే స్థానిక కౌన్సిలర్ సంధ్యా హనుమంత్ రావు వెంటనే స్పందించి ఇళ్లల్లోకి దోమలు, మురికి దురువసన, రోగాలు వచ్చే ప్రమాదం ఉందని అలాంటివి ఏవి రాకుండా, మల్లంపేట్ బిల్ కలెక్టర్ రఘుపతి రెడ్డి తో, కలిసి మున్సిపల్ సిబ్బందితో దగ్గరుండి బీజింగ్ పౌడర్ ఇళ్లల్లో,ఇంటి చుట్టుపక్కల కాలనీలో మొత్తం చెల్లించడదం

జరిగింది. సెలవు దినమైన ప్రజలకు ఇబ్బంది కలగకుండా ప్రజల్లో వుంటు దగ్గరుండి వాళ్ళ బాధలు అర్థం చేసుకొని వారి మధ్యనే గత మూడు రోజుల నుంచి ఉంటున్న అధికారులకు ప్రజా ప్రతినిధులు,దాదాపు రెండు రోజుల పాటు తమ సొంత ఖర్చులతో భోజన సౌకర్యాలు దగ్గరుండి, ఏర్పాటు చేసిన స్థానిక కౌన్సిలర్ సంధ్య హనుమంతరావు కి ప్రజలు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కల్వకుర్తి కాబోయే ఎమ్మెల్యే గా ఉప్పల వెంకటేష్ అయితేనే అన్ని అర్హతలు వున్నా నాయకుడు పోలె మహేష్ గిరికొత్త పల్లి




**రంగారెడ్డి జిల్లా శుభ తెలంగాణ** :కల్వకుర్తి నియోజకవర్గం లో చాలా మంది పెద్ద పెద్ద నాయకులు వున్నా ఏ ఒక్క నాయకుడు ఏ పార్టీ కూడా పేద ప్రజలకు సహాయం చేయలేదని ఉప్పల వెంకటేష్ అన్న పేద ప్రజలే తన జీవితంగా భావించి తన సొంత డబ్బుల తో అనేక కార్యక్రమలు చేపట్టి ప్రజల గుండెల్లో నిలుస్తున్నాడు సామజిక మధ్యమాలో వార్త పత్రికలలో రాష్ట్ర ప్రజలు అందరు గమనిస్తున్నారు ప్రభుత్వ దృష్టిలో కూడా ఉప్పల ట్రస్ట్ పేరు వెంకటేష్ అన్న పేరు వుంది కల్వకుర్తి నియోజకవర్గనికి ఉప్పల ట్రస్ట్ చెర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న గారికి ఏ పార్టీ టికెట్ ఇచ్చిన రేబాలు వేసిన గెలిసే అవకాశాలు వున్నాయి

## సిఎస్ఐ చర్చ్ కి బ్లీచింగ్ పౌడర్ బాగులను పంపిణీ చేసిన కుమ్మరి యాదగిరి....



**శుభ తెలంగాణ** :కామారెడ్డి జిల్లా పిట్లం: మండల కేంద్రంలోని సీఎస్ఐ చర్చ్ లో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కుమ్మరి యాదగిరి వారి కుటుంబ సభ్యుల తో వెళ్లి చర్చి వారికి బ్లీచింగ్ పౌడర్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చ్ సభ్యులు బుర్రెమ్ బాలరాజ్ మాట్లాడుతూ వర్షాకాలం ఉన్నందున. పంచాయతీ కార్మికులు సమ్మెలో ఉండడంతో చెత్త లేపకపోవడం వల్ల చుట్టుపక్కల చెత్త చెదారం వల్ల దుర్వాసన వెదజల్లుతుందని చర్చిలో చర్చికి వచ్చేవారికి దుర్వాసన వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని యాదగిరి దృష్టికి తీసుకెళ్లంగానే ఆయన స్పందించి బ్లీచింగ్ పౌడర్ ను పంపిణీ చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.
సి ఎస్ ఐ చర్చ్ పాస్టర్.జయరాజ్ కమిటీ మెంబర్ గైన దేవదాస్ జాన్ రాజ్ దీన దయాల్ సంజువ్ వెంకట్ తదితరులు పాల్గొన్నారు

## రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి భారీ విరాళం



**ఇబ్రహీంపట్నం,జూలై 23 శుభ తెలంగాణ** :యాచారం మండలం కొత్తపల్లి గ్రామంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి గుట్ట శ్రీ శ్రీ రేణుక ఎల్లమ్మ గుడి నిర్మాణానికి ఇబ్రహీంపట్నం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్,రంగారెడ్డి జిల్లా కుమ్మర సంగం యూత్ విభాగం అధ్యక్షులు ఆడాల గణేష్ వరలక్ష్మి గుడి నిర్మాణానికి తన వంతు సహాయంగా 116000వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేయడం ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు గుడి నిర్మాణానికి సహాయం అందించిన వారి కుటుంబానికి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. అలాగే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బిజెపి పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువు

### కోఆపరేటివ్ సోసైటి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్



**ఇబ్రహీంపట్నం ,జూలై23 శుభ తెలంగాణ** :కేంద్రంలో బిజెపి పాలనలో పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందని కోఆపరేటివ్ సోసైటి డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు .మణిపూర్ లో గిరిజన మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటన భారత దేశం తలదించుకునేలా మణిపూర్ ఘటనలు చోటు చేసుకోవడం దుర్మార్గమని మండిపడ్డారు.కేంద్ర ప్రభుత్వం మహిళలకు రక్షణ కల్పించడంలో చట్టాలు చేసినంత బాధ్యతగా వాటిని అమలు చేయడం లేదని విమర్శించారు. ఇవాళ దేశంలో అరగంటకు ఒక దాడి మహిళలు, దళితులపై జరుగుతోందన్నారు. బిజెపి పాలిత ప్రాంతాల్లోనే ఈ అఘాయిత్యాలు ఎక్కువగా జరుగుతున్నాయని తెలిపారు. మహిళలకు భద్రత కల్పించడంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు.ఈ అల్లర్ల వెనుక ఏ శక్తులు దాగి ఉన్నాయో కేంద్ర ప్రభుత్వం తేల్చాలన్నారు. మణిపూర్ లో ఇంత జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోడీ ఎందుకు స్పందించడం లేదు. కేంద్ర ప్రభుత్వ బీజేపీ ఇప్పటికైనా దేశంలో ఉండే మహిళలందరికీ రక్షణ కల్పించాలి.

## గ్రామ పరిశుభ్రత కోసం పారిశుధ్య కార్మికురాలిగా సర్పంచ్



**ఇబ్రహీంపట్నం,జూలై 23 శుభ తెలంగాణ** :యాచారం మండలంలోని మంతన్ గౌరెల్లి గ్రామ పంచాయతీలో పారిశుధ్య కార్మికురాలిగా గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి కిషన్ నాయక్ మారారు.కొద్ది రోజులుగా పారిశుధ్య కార్మికులు సమ్మెలో ఉండడంతో గ్రామంలోని వీధులన్నీ చెత్తతో పేరుకుపోయాయి. ప్రజలు అవస్థలు పడుతుండడంతో గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి తన భర్త,తమ్ముడు పారిశుధ్య కార్మికుడిగా మారి ట్రాక్టర్ నడుపుతూ.. ప్రతి ఇంటికీ వెళ్లి చెత్తను సేకరించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ..గ్రామ పంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిశీలించి నెరవేర్చాలని కోరారు. సమ్మె సమయంలో గ్రామ ప్రజలు మురికితో రోగాల భారిన పడే అవకాశం ఉందని, తన వంతు సాయం చేసే అవకాశం వచ్చినందుకు ఆనందంగా ఉందని తెలిపారు.ప్రజలు ఇబ్బంది పడకూడదన్న ఉద్దేశంతోనే తము పారిశుధ్య కార్మికులుగా మారాల్సి వచ్చిందని అన్నారు. గ్రామాన్ని శుభ్రంగా ఉంచడానికి ప్రయత్నిస్తున్న సర్పంచ్ ను గ్రామ ప్రజలు అభినందిస్తున్నారు.

## ఇర్విన్ కొత్త మండలంలో ప్రభుత్వ కొత్త కార్యాలయలకు అన్నిటికి ప్రభుత్వ భూములు వున్నాయి

### ఇర్విన్ యువనాయకుడు జవాజీ శంకర్ రంగారెడ్డి జిల్లా



**శుభ తెలంగాణ** :ఇర్విన్ కొత్త మండల కేంద్రం మీద రకరకాలా అపోహలు వస్తున్నాయి మండల కావాలంటే ప్రభుత్వ కార్యాలయలకు భూములు కావాలని ఇర్విన్ లో ఎక్కడ లో లేవని కొంతమంది ప్రచారం చేస్తున్నారు ఇర్విన్ గ్రామ పంచాయతీ అయినా రెడ్డీపూరం లో మూడు ఎకరాల లో ప్రభుత్వ భూమి వుంది మరియు దిల్వార్కన్ పల్లి లో కొంత భూమి ఇర్విన్ మండల గ్రామ మధ్య లిచింత బొంద లో 10 కుంటల భూమి ఇంకా ఇలా చాలా ప్రభుత్వ భూములు అన్ని కార్యాలయలకు సరి పడ భూములు ఉన్నాయి అపోహలు ఎవరు నమ్మొద్దు అని శంకర్ న్యూస్ ఇండియా దినపత్రిక తో వివరించారు

## ఏపీ లోకాయుక్తకు ప్రత్యేక వెబ్సైట్



**శుభ తెలంగాణ : పల్నాడు జిల్లా జూలై 24**:ఇప్పటివరకు రెండు తెలుగు రాష్ట్రాల లోకాయుక్తకు ఒకే వెబ్ సైట్ ఉండగా.. ఏపీకి ప్రత్యేక వెబ్ సైట్ ను అందుబాటులోకి తీసుకొచ్చినట్లు లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి వెల్లడించారు. ఏపీ లోకాయుక్త వెబ్సైట్ lokayukta.ap.gov.in ను ఆయన ప్రారంభించారు.
లోకాయుక్త సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లోకాయుక్త జస్టిస్ లక్ష్మణరెడ్డి సూచించారు. లోకాయుక్తకు సంబంధించి నియమ నిబంధనలు, ఇతర వివరాలు వెబ్ సైటులో ఉంటాయన్నారు.

## పాల్వంచ సామాజిక ఆరోగ్య కేంద్రం సేవలు మరువలేనివి

- కార్పొరేట్ హాస్పిటల్ కి ధీటుగా డాక్టర్ నూకల సింధు...
- కార్పొరేట్ వద్దు పాల్వంచ సామాజిక ఆరోగ్య సెంటర్ ముద్దులి.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శుభ తెలంగాణ ::** బూర్గంపహాడ్ మండలం లో సోంపల్లి గ్రామస్తులు గాథ ఒక నెల నుండీ డెంగ్యూ జ్వరం లో కొట్టిమి ట్టుతున్న ప్రజలు. నీకు ఎం భయం లేదు నేనున్నా అంటున్న డాక్టర్ సింధు.
ఎంత మంది నైనా చేర్చుకోండి పడకలు లేవు అని చెప్పొద్దు అని సూపరింటెండెంట్ గారి ఆజ్ఞ గడిపిన 15 రోజుల్లో 15 నుండి 20 మంది సోంపల్లి గ్రామస్థులు డెంగ్యూ తో హాస్పిటల్ లో జాయిన్ అయ్యరు.100% చికిత్స నర్సుల సేవలు బేష్ అంటున్న సోంపల్లి గ్రామప్రజలు తండోప తండాలుగా పాల్వంచ ఆసుపత్రిలో సోంపల్లి గ్రామస్థులు వివరాల్లోకి వెళితే పెంకే అనసూర్య సోంపల్లి గ్రామస్థులు డెంగ్యూ జ్వరంతో బాధ పడుతూ పాల్వంచ ప్రభుత్వం హాస్పిటల్ కి వెళ్ళగా కార్పొరేట్ హాస్పిటల్ కి ధీటుగా డా. నూకల సింధు వైద్య సేవలు అందించి పేద ప్రజల పక్షంగా నేను ఉన్నా మనో ధ్యర్యం నింపు మంచి సేవలు అందించి ముడు రోజుల్లో పూర్తిగ క్యూర్ చేసి ఇంటికి పంపించారు డాక్టర్ సింధు మరియు వారి సిబ్బంధి. డెంగ్యూ ఫీవర్ కి కార్పొరేట్ రకరాల టెస్ట్ లు చేసి 20 వేల నుండి 30 వేల వరకు గుంజుకుంటున్న రోజుల్లో రూపా కర్చు లేకున్నా పూర్తి ఆరోగ్యంతో ఇంటికి వచ్చిన అనసూర్య ని చూసినా కుటుంబసభ్యులు డాక్టర్ సింధు గారిని సిబ్బంది ని ప్రశంసించారు. అంతే కాకుండా అదేయ్ సోంపల్లి గ్రామానికి చెందిన నస్కూరి రాకేష్ , బింగి శివరం , బోరెం సంపత్ , పెంకె ప్రేమ లత , పెంకే వెంకటేశ్వర్లు , బతుల సాయి సందీప్ , నస్కూరి వెంకట్రావు , నస్కూరి సుజాత ,పొంది లక్ష్మి, పెంకే ఈశ్వరమ్మ, బింగి వెంకటేశ్వర్లు, బోరెం జయ అను వారు కూడా డెంగ్యూ తో బాధ పడుతున్నా వారికి చెప్పగా వారు కూడా పాల్వంచ కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో అడ్మిట్ ఆయు ట్రీట్మెంట్ తీసుకుంటున్నారు. వారు కూడా అక్కడ సేవలను అభినందించారు. ఇంకా సోంపల్లి గ్రామ నుండి అనేక మంది ప్రజలు చికిత్స నిమితం పోయి సంతోషం గా అక్కడ సేవ లు ని చూసి గ్రామస్థులకు తెలియ చేస్తున్నారు. అక్కడసూపర్డెన్ గారిని , డాక్టర్ సింధు గారిని మరియూ నర్సు సిబ్బంధి గ్రామస్థులు అందరు ప్రశంసిస్తు. ఇంకా మీ సేవలు అనేక మంది పేద లా జీవితంలో వెలుగు నింపాలి అని డా.సిందు గారిని మీరు మీ జీవితం లో ఉన్నతమైన స్థానం లోకి పోవాలి అని సోంపల్లి గ్రామస్థులు కోరుకుతున్నారు...

## గడపగడపకు త్రిష దామోదర్ రాజ నర్సింహా



**జూలై 24 శుభ తెలంగాణ** :మెదక్ జిల్లా ఆందోల్ నియోజకవర్గం టేక్మాల్ మండల పరిధిలోని సాలోజిపల్లి గ్రామ పంచాయతీలలో గడపగడపకు కాంగ్రెస్ కార్యక్రమాన్ని ఆదివారం నిర్వహించిన అందోల్ నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ కూతురు త్రీష ఈ సందర్భంగా వారు సాలోజిపల్లి గ్రామపంచాయతీలో ప్రతి గడపగడపకు తిరుగుతూ ప్రజలతో మమేకమై 2024 లో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ, భూమి లేని రైతు కూలీలకు సంవత్సరానికి 12 వేల ఆర్థిక సహాయం, ధరణి పోర్టల్ రద్దుచేసి పోడు భూములకు పట్టాల పంపిణీ, 500కు వంట గ్యాస్ వివిధ గ్రామలలో పలు అభివృద్ధి కార్యక్రమాలు గురించి వివరించారు ,కావున ప్రజలందరూ రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించాల్సిందిగా వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నిమ్మ రమేష్, నాయకులు .మాణిక్యం,కిషోర్, సంగమేష్ గౌడ్. మాన్ కిషన్. కాంగ్రెస్ సలోజిపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేముల యాదగిరి, పార్టీ నాయకులు సొంగ రాజు, కోడపాక యాదగిరి, మహమ్మద్ రియాజుద్దీన్. వేముల విట్టల్, వడ్డే చెన్నయ్య, వడ్డే హొన్మయ్య. నాగయ్య. పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ మండల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ తో ఆటలాడుట మన ప్రాణానికే ప్రమాదం-జి.యం



**టేకులపల్లి జూలై 23 శుభ తెలంగాణ :** ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ జాన్ ఆనంద్ ఇండ్లలో విద్యుత్ వినియోగించేటప్పుడు జరుగుతున్న పొరపాట్లు వాటికి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఉద్యోగులందరికీ అవగాహన పెంపొందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తడి బట్టలతో తడిచేతులతో కరెంటు స్విచ్లు ఆన్ ఆఫ్ చేయరాదని, విద్యుత్ స్తంభాలకు వాడిన స్టే వైరును తాకరాదని, ఎర్త్ వైర్లను కట్ చేయరాదని, ఎర్త్ పిట్ లను తొలగించరాదని, కాళ్లకు చెప్పులు వేసుకుని మాత్రమే విద్యుత్ పరికరాలను ఉపయోగించవలెనని, విద్యుత్తు తో పనిచేసే ఇస్త్రీ పెట్టె, ఎయిర్ కూలర్, రిఫ్రిజిరేటర్, మిక్సీ మొదలగు వాటిని మూడు పిన్నులు ఉండే ప్లగ్గు మరియు సాకెట్లను వాడుతూ ఎర్త్ వైర్ ను సరిగా అమర్చుకోవాలని, ఇంటిలో విద్యుత్ సరఫరాల లోపం వచ్చినప్పుడు ఎలక్ట్రీషన్ మాత్రమే రిపేరు చేయవలెనని, క్వార్టర్స్ నందు కంపెనీ అమర్చిన వైరింగ్ మార్పులు చేర్పులు చేయరాదని, విద్యుత్ ను , ఇంధన వనరులను ఆదా చేసి సింగరేణి ప్రగతికి తోడ్పాటు అందించాలని తెలిపారు.

# మేరు సంగం బయ్యారం మండల నూతన కమిటీ ఎన్నిక

# మేరు కులస్తుల అందరికీ సబ్ సీడీ లోన్లు ఇవ్వాలి



**శుభ తెలంగాణ :**మహబూబాబాద్ జిల్లా బయ్యారం:... మేరు సంఘం తెలంగాణ రాష్ట్రం (రి.నెం. 1059/77) ఆదేశానుసారం ఆదివారం మహబూబాబాద్ జిల్లా ఇల్లందు నియోజకవర్గం బయ్యారం మండలం లో మేరు సంఘం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు మహబూబాబాద్ జిల్లా ఎన్నికల ఇంచార్జ్, జిల్లా అడహాక్ కమిటీ కన్వీనర్ సోమా. కోటేశ్వర రావు మేరు, ఎన్నికల పరిశీలకులు అడపా.మల్లికార్జున్,అడ హక్ కమిటీ కో కన్వీనర్ వెన్ను.ప్రవీణ్ కుమార్ మేరు లు ఏక గ్రీవఎన్నిక నిర్వహించి కమిటీని ప్రకటించారు..ఈ సందర్భంగా మహబూబాబాద్ జిల్లా మేరు సంఘం మాజీ అధ్యక్షులు,జిల్లా ఎన్నికల ఇంచార్జ్ సోమా.కోటేశ్వర రావు మేరు మాట్లాడుతూ. మేరు కులస్తులు తమ కుల వృత్తి ఐన టైలర్ పని పై ఆధారపడి జీవిస్తున్నారని, నిరంతరం చేతితో పంపకాలు, ఖాజాలు,బటన్లు,ఉక్కులు వేస్తూ, దుస్తులు కుట్టే సందర్భం లో కండ్లు కనపడక, చూపులు మందగించి,తీవ్రమైన కండ్ల జబ్బులకు లోనవుతున్నారని, అ%శీ%దుకే 50 సంవత్సరాలు నిండిన మేరు కులస్తులకు ఇతర బీసీ కులాలకు ఇచ్చిన విదంగానే ఆసరా పింఛన్లు ఇవ్వాలని అదేవిధంగా మేరు కులస్తులందరికీ సబ్ సీడీపై లోన్ ఇవ్వాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రెడీమేడ్ దుస్తులు రావడంవల్ల పనులు లేక మేరు కులస్తులు పస్తులుంటున్నారని, ప్రభుత్వ స్కూల్స్, హాస్టల్స్ లలో యూనిఫామ్ కుట్టు టెండర్ లను స్థానిక మేరు సంఘాలకే బేషరతుగా ఇవ్వాలని,అలాగే ప్రతి మేరు కుటుంబానికి ఉచితంగా జుకి,పెద్దమేకర్ కుట్టు మిషన్లు ఇవ్వాలని, మేరు కులస్తులను బీసీ 'డి' నుండి బీసీ 'ఏ' లోనికి మార్చాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతనంగా ఎన్నికైన బయ్యారం మండల కమిటీ కి శుభాకాంక్షలు తెలిపారు బయ్యారం మండల మేరు సంఘం ( 2023-2026 ) నూతన కమిటీ :బయ్యారం మండల మేరు సంఘం అధ్యక్షుడుగా గట్ల. గణేష్ , ప్రధాన కార్యదర్శి గాలి వెన్ను. వేణు, కోశాధికారి గా కీర్తి. నాగయ్య , ఉపాధ్యక్షులు గాలిదొనకొండ. రామనాథం, కీర్తి.నరేష్, వెన్ను. మోహన్, రామగిరి. వెంకటేశ్వర్లు సింగు. రామనర్సయ్య. కార్యదర్శులు రామగిరి. రవి, కీర్తి. ఉదయ్, రామగిరి. మహేష్, సింగు. సిద్దార్ధ దికొండ .దామోదర్,రామగిరి. ఉపేందర్,నిర్వాహక కార్యదర్శులు గా కొత్తకొండ. సంపత్ మేరు, రామగిరి. రమేష్ , గట్ల. రమేష్, రామగిరి. సోమయ్య ,గార్లను ఏక గ్రీవంగా ఏన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల మేరు కులస్తులు పాల్గొన్నారు..

# జిపి కార్మికుల మెడకు ఉరితాల్లు వేసుకొని నిరసన



**ఇబ్రహీంపట్నం,జూలై23 శుభ తెలంగాణ :**గ్రామపంచాయతీ కార్మికుల సమ్మెలో భాగంగా రంగారెడ్డి జిల్లా మంచాల మండల కేంద్రంలో 18వ రోజు కార్మికుల సమ్మె కొనసాగుతుంది. అందులో భాగంగా ఆదివారం సమ్మె పట్ల ప్రభుత్వ మొండి వైఖరికి నిశనగ మెడకు ఉరితాల్లు వేసుకొని నిరసన తెలిపారు. సమ్మెకు మద్దతుగా జేఏసీ జిల్లా చైర్మన్ గ్యర పాండు,సి ఐ టీ యు మండల కన్వీనర్ పోచమోని కృష్ణ మద్దతు తెలిపి అనంతరం వారు మాట్లాడుతూ

గ్రామాల్లో కార్మికులు పనులు చేయకపోయినా బలవంతాన ఫోటోలు దింపుకొని పై అధికారులకు పనులు చేసినట్లు చూపించుకో కోవడం సిగ్గుసేటనీ విమర్శించారు. మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీలలో ఉన్న కార్మికులు సమ్మెలో ఉంటే కొన్ని గ్రామాల్లో కార్మికుల చేత పనులు చేసిన పాత పోటోలు పై అధికారులకు పంపించుకుంటున్నారు. సమ్మెలో ఉన్న కార్మికుల చేత పనులు చేయకపోయినా పనులు చేసినట్లు పోటోలు తీసుకొని పంపుకోవడం ఏమిటని ప్రశ్నించారు.

కొంత మంది పంచాయతీ కార్యదర్శులు ప్రమోషన్ల కోసం జిపి కార్మికులను బలవంతం చేస్తున్నారని విమర్శించారు.అధికారులు ఇలాంటి సిగ్గుమాలిన పనులను మానుకోవాలని సూచించారు. పై అధికారుల మెప్పుకోసం పోటోలు పంపించినంత మాత్రాన కార్మికులు చేస్తున్న సమ్మె ను ఆపలేరని అన్నారు.అధికారులు ప్రజాప్రతినిధులు ఎన్ని రకాలుగా విచ్ఛిన్నం చేయాలనుకున్న సమ్మె మాత్రం కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు ఖాజా పాషా భాస్కర్, నాయకులు శంకరయ్య, రవి, సురేష్, యాదయ్య, అర్జున్, నర్సింహ, వెంకటయ్య,అంజయ్య, పాండు, బీరప్ప, రోషమ్మ,చంద్రమ్మ,గంగమ్మ,లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# కనుల పండువగా సాగిన తొట్టెల ఊరేగింపు




**ఇబ్రహీంపట్నం,జూలై23 శుభ తెలంగాణ :**బోనాల పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీకని టిపిసిసి కమిటీ సభ్యులు ఆదిభట్ల కౌన్సిలర్ మర్రి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆదిభట్ల మున్సిపాలిటీ లో బోనాల ఉత్సవాల్లో భాగంగా తొట్టెలు ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొని పోచమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామ దేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో, పాడిపంటలతో, అష్టైశ్వర్యాలతో, సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు.ఈ కార్యక్రమంలో దర్శన్ గౌడ్, రఘువీర్ గౌడ్, పాండురంగారెడ్డి, గోపాల్ గౌడ్, రజనీకాంత్ గౌడ్, సాయిబాబా గౌడ్, కోర జంగయ్య, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,సింగర్ శివ,గ్రామ ప్రజలు, యువకులు, బంధుమిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తుంగతుర్తి గడ్డ మీద్ద హ్యాట్రిక్ విజయం గాదరి కిషోర్ దే

**బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా మండల ప్రధాన కార్యదర్శి జటంగి శ్రీశైలం యాదవ్**

**శుభ తెలంగాణ :** తుంగతుర్తి నియోజకవర్గంలో నియోజకవర్గ అభివృద్ధి ప్రధాతా ఉస్మానియా విద్యార్థి ఉద్యమ కెరటం విద్యమంతుడు స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ వచ్చిన తరువాత ఈ నియోజకవర్గనికి కక్ష్యాలు కార్పాన్నాలు పోయి కొత్త వెలుగు వచ్చిందిని ప్రతి ఊరురు పెద్ద పెద్ద సమాధులు కనపడే నా నియోజకవర్గంలో ఇప్పుడు చూద్దాం అన్న ఒక్క సమాధి కూడా కనపడటలేదు కారణం గాదరి కిషోర్ కుమార్ అని బీ ఆర్ ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి జటంగి శ్రీశైలం యాదవ్ అన్నారు.తెలంగాణ అనేక సంక్షేమ పథకలతో దేశానికి ఆదర్శమంతంగా నిలిచినా ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారతో తుంగతుర్తి నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి పరించేందుకు అహర్నిశలు కష్టపడుతు నియోజకవర్గం నికి దళిత బందు దళిత బీమా కెసిఆర్ కిట్టు మీషన్ భగీరథ పల్లె వెలుగు ప్రకృతి వనం మన ఊరు మన బడి కాళేశ్వరం జలాలు కళ్యాణ్ లక్ష్మి షాదీ ముబారక్ ఒంటరి మహిళా వికలాంగుల పెన్షన్స్ ఆసరా పెన్షన్స్ కాల్లగీత కార్మికులు పెన్షన్స్ చేనేత కార్మికుల పెన్షన్స్ ఇలాంటి పథకాలలో ముందుకు సాగుతున్నారు అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో ఈ తొమ్మిది సంవత్సరాలో గోదావరి జలాలను తీసుకొచ్చి బిడు పడ్డ భూములు పచ్చని మాగానిగా తయారుచేసి కొన్ని లక్షల ఎకరాలు సాగు చేసి కొన్ని కోట్ల క్వింటాల ధ్యాన్యాన్ని ఎగుమతి చేస్తుందాటి పశ్చిమ బెంగాల్ ని సైతం పక్కకు నెట్టి తెలంగాణ రాష్టం ముందుజలో ఉంది అంటే కారణం కాళేశ్వరం జలాలు తెచ్చి వీరుడు గాదరి కిషోర్ కుమార్ ఈరోజు భారతదేశంలో మొత్తం వైపు చుసి భారతదేశ ఆహార ధన్యగరం తెలంగాణ అన్ని గర్వాంగా చెప్పుకునేలా చేసింది కెసిఆర్,కెసిఆర్ సహకారంతో శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అదేవిధంగా రైతులన్న కలల్లో ఆనందం నినప్పారున్న.ఈ నియోజకవర్గన్ని మరింత అభివృద్ధి పథకలలో తీసుక వెళ్లాలంటే వచ్చే ఎన్నికలలో ప్రతి కార్యకర్త కంకణబద్దులై శ్రమా చేసి అందరం కలసి మన అభివృద్ధి ప్రధాత డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ ని ఎమ్మెల్యే గా అత్యధిక మెజారిటీతో గెలిపించిందానికి ప్రతి ఒక్క కార్యకర్త కృషి చెయ్యాలి.

# చీఫ్ విప్ కు వినతి పత్రం అందజేత



**శుభ తెలంగాణ :**అభ్యర్థులు తెలంగాణలో అత్యంత ఆదరణ పోటీ ఉన్న గ్రూప్ 2 పరీక్షకు ముందు తర్వాత వివిధ పోటీ పరీక్షలు ఉన్నందున గ్రూప్ 2 పరీక్షను వాయిదా వేయాలని వివిధ పోటీ పరీక్షల అభ్యర్థులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ కు తేదీలను మార్చేందుకు సహకరించాలని, మంత్రి కేటీఆర్ దృష్టికి తీసుకువెళ్లాలని ఆదివారం వినతిపత్రం అందజేశారు. దీంతో ప్రభుత్వానికి సమస్యను వివరిస్తామని చీఫ్ విప్ అభ్యర్థులకు హామీ ఇచ్చారు. గ్రూప్-2 పరీక్షలకు కేవలం 6 రోజుల ముందు గురుకుల టీచర్ పరీక్షలు మూడు రోజుల తర్వాత జూనియర్ లెక్చరర్ పరీక్షలతో పాటు అనేక పోటీ పరీక్షలు ఉన్నాయని పరీక్షల మధ్య తక్కువ సమయం ఉన్నందున పోటీ పరీక్షలకు సిద్ధపడే అభ్యర్థులకు ఇబ్బందులు ఎదురవుతాయని తెలిపారు దీనివలన ఏ పోటీ పరీక్షల్లో ఉత్తీర్ణులు కాలేరని గ్రూప్-2 పరీక్ష తేదీలను మార్చి వేరే తేదీలను ప్రకటించాలని 5 లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో ఆడుకోవద్దని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పోటీ పరీక్షల అభ్యర్థులు పెర్వలా నరేష్, దెంచనాడి సతీష్ చారి, రాజు, ప్రసాద్, శ్రీనివాస్, రంజిత్, భాను మరియు నరేష్ పాల్గొన్నారు.

# సెయింట్ అగ్నేష్ స్కూల్ సేవలు మరువలేనివి.



**శుభ తెలంగాణ :**డోర్నకల్ మండలంలో కరోనా సమయంలో ప్రజలకు అనేక సేవలను అందించిన సెయింట్ అగ్నేష్ స్కూల్ కరస్పాండెంట్ ఆంటోని, ప్రిన్సిపాల్ హెలెన్ రాణి .. ప్లాస్టిక్ కవర్లు ద్వారా క్యాన్సర్ భారిన పడుతున్న ప్రజలను కాపాడాలని దుడసంకల్పంతో ప్లాస్టిక్ కవర్లు వద్దు, గుడ్డ సంచులు ముద్దు, అంటూ డోర్నకల్ నలుమూలల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించి పట్టణ గ్రామీణ ప్రజలకు గుడ్డ సంచులు అందించారు.. సెయింట్ అగ్నేష్ స్కూల్లో చదువుతున్న విద్యార్థులు నైపుణ్యాన్ని గుర్తించి మట్టిలో మాణిక్యాలుగా వెలికి తీసి వారి యొక్క ముందు భవిష్యత్తు కు పునాదులు వేస్తుందని.. ప్రతి సంవత్సరం క్రిస్టమస్ పర్వదినాన ఉచితంగా అటో డ్రైవర్లకు, జర్నలిస్టు కు, స్కూల్ లో పని చేస్తున్న యాజమాన్యానికి.. ఆంటోనీ హెలెన్ రాణి చేతుల మీదుగా బట్టలు పంపిణీ చేస్తారని.. ప్రతి సంక్రాంతికి మహిళలను ఉత్సాహం పరిచయం ముగ్గుల పోటీలు పెట్టి మహిళలకు బహుమతులు అందిస్తారు ..ఈ మధ్య కాలంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు ఎన్నికైన అంటోనీ,ముందు భవిష్యత్తు ఇలాగే విద్యార్థుల నైపుణ్యాన్ని గుర్తించడమే కాకుండా ప్రజలకు సేవలు చేయాలని డోర్నకల్ పట్టణ ప్రజలు పేర్కొన్నారు..

# ఉగ్ర ఆధ్వర్యంలో కంటి పరీక్షలు



**శుభ తెలంగాణ కనిగిరి జూలై23:** కనిగిరిలో మాజీ ఎమ్మెల్యే, టీడీపీ ఇన్‌చార్జి డాక్టర్ ఉగ్ర నర సిం హారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక అమరావతి గ్రౌండ్స్, టీడీపీ కార్యాలయంలో ఉచిత నేత్ర వైద్య శిబిరాన్ని నిర్వహించారు. జనని చా రిటబుల్ ట్రస్ట్, శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ సహకారంతో జరి గిన ఈ కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. కంటి సంబంధ బాధితులు పెద్ద సంఖ్యలో శిబిరానికి వచ్చి పరీక్షలు చేయించు కున్నారు. కనిగిరి నియోజకవర్గంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి కూడా రోగులు తరలి వచ్చి కంటి వైద్య పరిక్షలు చేయించు కున్నా రు. గుంటూరు పెద కాకాని శంకర కంటి ఆసు ప త్రిలో శస్త్ర చికిత్సలు చేస్తామని తెలిపారు. రోగులకు, వారి వెంట వచ్చే వారికి అన్ని సౌకర్యాలతో ప్రత్యేక వాహనంలో తరలించనున్నారు. ఆదివారం నిర్వ హించిన కంటి వైద్య శిబిరంలో టీడీపీ నాయ కులు పాల్గొనగా, తెలుగు యు వత, ఐటీడీపీ కోఆర్డినేటర్లు వలంటీర్లుగా రోగులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా సేవ లందించారు. డాక్టర్ ఉగ్ర రోగుల కోసం ప్రత్యే కంగా భోజన వసతిని ఏర్పాటు చేశారు. బా రులు తీరిన ప్రదేశానికి వెళ్లి రోగుల యోగ క్షేమాలను ఉగ్ర తెలుసుకు న్నారు. కంటి ఆప రేషన్‌లకు ఎంపికైన రోగులకు మనో ధైర్యాన్ని అందించారు. వారి కుటుంబ సభ్యులకు నేను న్నానంటూ భరోసా ఇచ్చారు. వచ్చినవారు ఉగ్రకు కృతజ్ఞతలు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న గుడ్లూరు మండల జనసేన

**తెట్టు గ్రామం లోని గిరిజన కాలనీ లో పేద కుటుంబానికి బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ**

**శుభ తెలంగాణ కందుకూరు జూలై23:** పవన్ కళ్యాణ్ గారి ఆశయాలు జనసేన పార్టీ సిద్ధాంతాలు బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్ళే జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా గుడ్లూరు మండలం లో తెట్టు గ్రామం లోని గిరిజన కాలనీ లో యాకసిరి చెంచయ్య లక్ష్మి పేద దంపతులకు కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు ఇనకొల్లు శ్రీనివాసులు ( ఇనకొల్లు ట్రస్ట్ ) ఆర్థిక సహకారంతో 25 కేజీ ల బియ్యం కొన్ని నిత్యావసర వస్తువులు గుడ్లూరు మండల జనసేన నాయకులు ఆధ్వర్యంలో ఇవ్వడం జరిగింది. ఈసందర్భంగా అన్నంగి చలపతి మాట్లాడుతూ స్థానిక జనసేన నాయకులు రహంతుల్లా ఇచ్చిన సమాచారం మేరకు యాకసిరి లక్ష్మి కి తమ పని రీత్యా అకస్మాత్తుగా కాలు విరిగింది చెంచయ్య కు వయస్సు రీత్యా అనారోగ్యం కారణంగా ఏ పని చేయలేకపోవడంతో కుటుంబ పోషణకు దుర్భర పరిస్థితులు నెలకొన్నాయి. ఈ దృష్ట్యా మేము పవన్ కల్యాణ్ గారు బడుగు బలహీన వర్గాలకు అండగా ఉండే ఆయన ఆదర్శాలను స్ఫూర్తి గా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగిస్తున్నాం అని చెప్పడం జరిగింది.శ్రీనివాస్ మూలగిరి మాట్లాడుతూ 98 శాతం సంక్షేమం కొనసాగించాం, బటన్ నొక్కేసాం అని గొప్పలు చెప్పుకొంటున్న ఈ వైకాపా పెద్దలు వాస్తవాలను గమనించకుండా అసత్యాలు ప్రచారం చేసుకోవడం పరిపాటి అయింది అదేమంటే ప్రజలకు ఏమాత్రం ప్రయోజనం లేని పవన్ కల్యాణ్ గారి వ్యక్తిగత జీవితాలను తెరమీదకు తెచ్చి వారాహి యాత్ర లో ఆయన ప్రస్తావిస్తున్న ప్రభుత్వ వైఫల్యాలు చర్చకు రాకుండా డైవర్షన్ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. సొంత టీవీలు గానీ, పత్రికలు గానీ లేకపోయినప్పటికీ వారాహి యాత్ర రాష్ట్ర వ్యాప్తంగా కొనసాగితే ప్రభుత్వ వైఫల్యాలు పట్ల ఖచ్చితంగా మేధో మథనం జరుగుతుంది తద్వారా జనసేన వంటి ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది అని ఆశాభావం వ్యక్తంచేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసైనికులు మూలగిరి శ్రీనివాస్ అన్నంగి చలపతి అమోస్ రంగసాయి గౌడపేరు రమేష్ రహంతుల్లా అనిమిశెట్టి మాధవ రావు ఆలా శివ కంతా హజరత్తయ్య కొనికి రాజేష్ కోటి రామిశెట్టి సుబ్బారావు గుండెమడుగుల భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీనల్ల పోచమ్మ తల్లి ఆలయంలో అన్నదాన కార్యక్రమం....

**ఒడిబియ్యం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నకోలన్ నీరజ హనుమంత్ రెడ్డి...**

**శుభ తెలంగాణ :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట పరిధిలోని సోమయ్య నగర్ లో ఆషాఢమాస బోనాల పండుగ సందర్భంగా శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ తల్లీ ఆలయంలో ఒడి బియ్యం కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొంది నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో ,సుఖసంతోషాలతో ఉండాలి అమ్మవారిని కోరిన నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ నాయకురాలు కోలన్ నీరజ హన్మంత్ రెడ్డి అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డ్ మెంబెర్ గణేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Sri N.C. Shekar.Corporate Office : Rama Krishna Publications, D. No: 8-3-319/8,Flat No:304 Prasanthiram Towers, Ameerpet, Hyderabad, Telangana- 35, India.RNI-TELTEL/2017/72695,Editor :N.C.Shekar.Cell :7799911110.Email:subhatelangana@gmail. com